


షణ్ముఖ

RNI : APTEL / 2023 / 89152

SHANMUKHAVELUGU

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు

తెలుగు దినపత్రిక




సంపుటి : 2 సంచిక : 242 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ గురువారం 31 జూలై 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 242 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Thursday 31 July 2025 PAGES : 8 PRICE : 3/-

## నేడు జగన్ పర్యటన ముగిశాక కాకాణి దుర్మార్గాలు బయటపెడతా



నేడు నెల్లూరు వస్తున్న వైసీపీ అధినేత జగన్

జైల్లో ఉన్న కాకాణి గోవర్ధన్ రెడ్డిని పరామర్శించనున్న వైనం

జగన్ మాట విని ఎంతమంది జైలు పాలయ్యారన్న సోమిరెడ్డి

వారిని కూడా జగన్ పరామర్శించాలని డిమాండ్

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 30)

వైసీపీ అధినేత జగన్ నేడు నెల్లూరు పర్యటనకు వస్తుండడంపై టీడీపీ సీనియర్ నేత సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి స్పందించారు. జగన్ ఏ ముఖం పెట్టుకుని నెల్లూరు -మిగతా 2లో

## కూటమి ప్రభుత్వంతోనే గ్రామాల్లో అభివృద్ధి వైవీబీ రాజేంద్రప్రసాద్



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 30)

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చాక గ్రామపంచాయతీలు అభివృద్ధి చెందుతున్నాయని ఏపీ సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వైవీబీ రాజేంద్రప్రసాద్ అన్నారు. అనంతపురంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో మీడియాతో ఆయన మాట్లాడారు. వైకాపా హయాంలో పంచాయతీల సమస్యలపై అనేక పోరాటాలు చేశామని, ఇవాళ కూటమి ప్రభుత్వం వాటిని పరిష్కరించిందని చెప్పారు. రూ. 6వేల కోట్లతో అభివృద్ధి పనులు చేస్తూ గ్రామాల్లో మౌలిక సదుపాయాలు -మిగతా 2లో

## ఒక్కసారి కూడా అడుగు పెట్టలేదు.. విక్రయానికి బిల్‌గేట్స్ విలాస నౌక

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జూలై 30)

మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్‌కు చెందిన విలాసవంతమైన నౌకను విక్రయించనున్నారు. ఈ విలాస నౌకను యూరప్‌లోని మొనాకోలో సెప్టెంబర్ -మిగతా 2లో



## జగన్ మూడేళ్లు పంటబీమా వాటానే ఇవ్వలేదు



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జూలై 30)

పంటల బీమాకు సంబంధించిన రైతుల వాటాను ప్రభుత్వమే చెల్లిస్తుందని చెప్పి జగన్ ప్రభుత్వం మూడేళ్లు ఆ వాటా సొమ్మునే ఇవ్వలేదని కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ ఆరోపించారు. దానివల్ల రైతులు ఇబ్బంది పడినట్లు పేర్కొన్నారు. మంగళవారం లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సమయంలో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనపై రాజస్థాన్‌కు చెందిన సభ్యుడు హనుమాన్ బేనివాల్ అడిగిన ప్రశ్నకు బదులిస్తూ చౌహాన్.. జగన్ రైతులకు చేసిన అన్యాయాన్ని ఎండగట్టారు. 'పంటల బీమా యోజన ఇదివరకూ జాతీయ వ్యవసాయ బీమా పథకం (ఎన్ఏఐఎస్) పేరుతో నడిచేది. అది రైతుకు ప్రయోజన కరంగా ఉండేదికాదు. ప్రధానమంత్రిగా మోదీ బాధ్యతలు చేపట్టిన తర్వాత బీమా కంపెనీ రైతు క్లెయిమ్‌ను 21 రోజుల్లోపు చెల్లించకపోతే రైతుకు 12% వడ్డీతో చెల్లించాల్సి ఉంటుందన్న షరతు విధించారు. చాలా ప్రభుత్వాలు బీమా కోసం రైతుల వాటా తామే ఇస్తామని చెప్పి ఇవ్వలేదు. ఆంధ్రప్రదేశ్‌లో జగన్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఇలాగే ఇబ్బందులు ఎదురయ్యాయి. అందువల్ల రాష్ట్ర ప్రభుత్వం తన వాటా -మిగతా 2లో

# ఏపీలో మైక్రోసాఫ్ట్ ఎక్స్‌పీరియన్స్ జోన్ ఏర్పాటు చేయాలి



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 30)

జనరేటివ్ ఏఐ ఆధారిత పరిష్కారాలను కనుగొని సమన్వయం చేయడానికి ఏపీలో మైక్రోసాఫ్ట్ ఎక్స్‌పీరియన్స్ జోన్‌ను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ఐటీశాఖ మంత్రి నారా లోకేశ్ ఆ సంస్థ ప్రతినిధుల్ని కోరారు. అమరావతి క్వాంటమ్ వ్యాలీ టెక్‌పార్క్‌లో అజూర్ ఓపెన్ ఏఐ సర్వీస్, మైక్రోసాఫ్ట్ కోపైలట్‌ను ఉపయోగించి పరిష్కారాలను అన్వేషించేందుకు మైక్రోసాఫ్ట్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ఆధ్వర్యంలో 2026లో హ్యాకథాన్ నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. దీనికి అవసరమైన సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. సింగపూర్ పర్యటనలో ఉన్న లోకేశ్ నేతృత్వంలోని బృందం.. మైక్రోసాఫ్ట్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆ సంస్థ గవర్నమెంట్ ఎఫైర్స్ హెడ్ మార్కస్ లోహ్, సెలా హెడ్ జాస్మిన్ బేగం, సీటీవో మార్క్ సౌజాలతో లోకేశ్ భేటీ అయ్యారు. భారత్‌లో అతిపెద్ద నైపుణ్యం కలిగిన ఐటీ నిపుణుల సమూహాల్లో ఏపీ ఒకటని చెప్పారు. అమెరికాలో భారతీయ ఐటీ శ్రామికశక్తిలో 25 శాతం కంటే ఎక్కువ మంది తెలుగువారే ఉన్నారన్నారు. మైక్రోసాఫ్ట్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్ భాగస్వామ్యంతో జనరేటివ్ ఏఐ, హైబ్రిడ్ క్లౌడ్, మైక్రోసాఫ్ట్ ఉత్పత్తులలో -మిగతా 2లో

## సింధూ జలాల ఒప్పందం... కీలక ప్రకటన చేసిన జై శంకర్

సింధూ జలాల ఒప్పందం అమలు నిలిపివేత కొనసాగుతోందని వెల్లడి

నీరు, రక్తం కలిసి ప్రవహించవని పునరుద్ఘాటన

నెహ్రూ హయాంలో జరిగిన తప్పిదాలను మార్చవచ్చని మోదీ నిరూపించారని వ్యాఖ్య



4

## జనసేన నేత మైక్ కట్ చేయాలన్న నాగబాబు..!

కూటమిలో జనసేన నేతలకు గుర్తింపు దక్కడంలేదని కార్యకర్త ఆవేదన

పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకెళ్లండంటూ నాగబాబుకు స్థానిక నేత విజ్ఞప్తి



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 30)

కూటమిలో మనస్పర్థల విషయం సమన్వయ కమిటీ చూసుకుంటుందన్న నాగబాబు కూటమి ప్రభుత్వంలో జనసేన నేతలకు తగిన గుర్తింపు లేదంటూ విశాఖపట్నం జనసేన నేత గోపికృష్ణ ఆవేదన -మిగతా 2లో

## ముష్కరుల్ని మట్టుబెట్టాం..



అయినా విపక్షాల ముఖాల్లో సంతృప్తి లేదు

ఆపరేషన్ మహాదేవ్‌లో హతమైంది 'పహల్గాం ఉగ్రవాదులే'

వారి వద్ద పాక్ ఓటరు కార్డులు

సిందూర్‌పై చర్చలో అమిత్ షా వ్యాఖ్యలు

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జూలై 30)

ఆపరేషన్ సిందూర్ ద్వారా పహల్గాం కుట్రదారులను, ఆపరేషన్ మహాదేవ్ ద్వారా నాటి ఊచకోతలో పాల్గొన్న ముష్కరులను హతమార్చామని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ప్రకటించారు. ముగ్గురు ఉగ్రవాదుల ఎన్‌కౌంటర్ వార్త విపక్ష సభ్యుల్లో ఆనందాన్ని నింపుతుందని తాను భావించానని, అయితే వారి ముఖంలో నిరుత్సాహం కనిపించిందన్నారు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌పై మంగళవారం లోక్‌సభలో రెండోరోజు జరిగిన ప్రత్యేక చర్చలో అమిత్ షా మాట్లాడారు. ఆపరేషన్ సిందూర్‌లో భారత దళాలు.. సరిహద్దు నుంచి 100 కిలోమీటర్ల దూరంలో ఉన్న పాక్ లక్ష్యాలపై దాడి చేశాయని చెప్పారు. పాక్ రక్షణ వ్యవస్థలను భారత బలగాలు దెబ్బతీయడంతో.. గత్యంతరం లేక ఆ దేశం రాజీకి వచ్చిందని తెలిపారు. -మిగతా 2లో

## ఏం కావాలని ఎన్టీఆర్ అడిగితే... డిగ్రీ కాలేజి అడిగాను

నర్సీపట్నంలో ఓ నర్సింగ్ కాలేజీలో ల్యాంప్ లైటింగ్ సెర్మనీ

హాజరైన ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు

చదువుకోవడం అంటే తనకు బాగా ఇష్టమని వెల్లడి



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 30)

ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు నర్సీపట్నంలో మదర్ నర్సింగ్ విద్యాసంస్థలో జరిగిన 'ల్యాంప్ లైటింగ్ సెర్మనీ' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆసక్తికరంగా ప్రసంగించారు. చదువు అంటే తనకు చాలా ఇష్టమని తెలిపారు. అయితే ఇంటర్ అయిపోయాక ఎక్కడికెళ్లి చదువుకోవాలో తనకు తెలియలేదని, నర్సీపట్నంలో డిగ్రీ -మిగతా 2లో

## ఆ జిల్లాలో ఆగస్టు 1 నుంచి 'నో హెల్మెట్ నో పెట్రోల్' అమలు

ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ లేకుండా బంకుకు వస్తే ఇంధనం నింపవద్దన్న అధికారులు

ఎల్లుండి నుండి ఈ నిర్ణయం అమలులోకి..

కార్లలో ప్రయాణించేవారు సీటు బెల్టు పెట్టుకోవాలని సూచన

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 30)

మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ జిల్లాలో ఆగస్టు 1 నుంచి 'నో హెల్మెట్ నో పెట్రోల్' విధానం అమలులోకి రానుంది. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ లేకుండా పెట్రోల్ పంపుకు వస్తే వారికి ఇంధనం నింపేందుకు అనుమతి నిరాకరించనున్నారు. ఎల్లుండి నుంచి ఈ నిర్ణయం అమలులోకి వస్తుందని జిల్లా అధికారులు వెల్లడించారు. ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలను నియంత్రించేందుకు ఇండోర్ జిల్లా యంత్రాంగం ఈ కీలక నిర్ణయం తీసుకుంది. రోడ్డు భద్రతా కమిటీ ఛైర్మన్, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ అభయ్ మనోహర్ సప్రే ఆదేశాల మేరకు ఈ ఉత్తర్వులను జారీ చేశారు. ద్విచక్ర వాహనదారులు -మిగతా 2లో

## ఆగస్టు 2న రైతుల ఖాతాల్లో రూ.3,156 కోట్లు జమ

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 30)

జగన్ హయాంలో రైతులకు రూపాయికే బీమా అమలు చేస్తామని జగన్ మూడేళ్ల పాటు ప్రీమియం ఎగ్గొట్టారని వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు మండిపడ్డారు. అసెంబ్లీలో బీమా చెల్లించామని అబద్ధాలు చెప్పడమే కాకుండా.. జీవో కూడా లేకుండా మోసం చేశారని ధ్వజమెత్తారు. బుధవారం విజయవాడలో అచ్చెన్నాయుడు మీడియాతో మాట్లాడారు. రూ. 3,138 కోట్ల బీమా బకాయిలు పెండింగ్‌లో ఉండేందుకు కారణం అప్పటి ప్రభుత్వం ప్రీమియం చెల్లించకపోవడమేనన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన -మిగతా 2లో



# హైకోర్టు తీర్పు జగన్, వైసీపీకి చెంపపెట్టు

ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ

కొచ్చెర్ల, ఉప్పరపాలెంలో సుపరిపాలన కార్యక్రమంలో జీవీ ఆంజనేయులు





(షణ్ముఖ వెలుగు, వినుకొండ, జులై 30)

పరిశ్రమలకు రాయితీలపై వైసీపీ విమర్శలకు హైకోర్టు తీర్పు చెంపపెట్టు అని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. రాష్ట్రంలో యువతకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కల్పించడమే ఏకైక లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకెళ్తోందని స్పష్టం చేశారు. ఇకనైనా జగన్ అండ్ కో బుద్ధి తెచ్చుకోవాలని, అడ్డగోలు విమర్శలు, అసత్య ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు. ఈపూరు మండలం కొచ్చెర్ల, ఉప్పరపాలెంలో జరిగిన సుపరిపాలనలో తొలిఅడుగు- ఇంటింటికీ తెలుగుదేశం ప్రచారంలో చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పాల్గొన్నారు. ఆయన ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు అందిన సంక్షేమ పథకాలు, అందాల్సిన పథకాలను వివరించారు. వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించేలా చర్యలు చేపట్టారు. ప్రభుత్వం ఆగస్టు నెల నుంచి అన్నదాత సుఖీభవ, స్మార్ట్ రేషన్ కార్డులు, ఉచిత బస్సు ప్రయాణం అందించేలా చర్యలు తీసుకుంటుందని వివరించారు. అనంతరం చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్ ప్రయాణాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని తీసుకున్న నిర్ణయం అభినందనీయమన్నారు. హామీల అమలుపై వైసీపీ చౌకబారు విమర్శలు చేస్తుందని, ప్రజలకు ఏం అవసరమో దానికి అనుగుణంగానే ప్రభుత్వ నిర్ణయాలు ఉంటాయని, వైసీపీతో చెప్పించుకోవాల్సిన పరిస్థితిలో ఎన్డీఏ ప్రభుత్వం లేదన్నారు. చేసిన పాపాలకు జగన్ జైలుకు వెళ్లడానికి సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా మరో పథకం అమలుకు రంగం సిద్ధమైందని, ఆగస్టు 2న రైతుల ఖాతాల్లో అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ నిధులు జమ చేయనున్నామని తెలిపారు. ఇందులో భాగంగా తొలివిడతగా రాష్ట్ర ప్రభుత్వం రూ.2,325 కోట్లు విడుదల చేయనుందని, కేంద్రం కూడా పీఎం కిసాన్ కింద రూ.831.60 కోట్లు అందించనుందని చెప్పారు. మొత్తంగా తొలివిడతలో రూ.3,156.60 కోట్ల మొత్తం రైతుల ఖాతాల్లో జమ అవుతుందన్నారు.

# సాంస్కృతిక స్మారక చిహ్నాలు ప్రదేశాలు పునరుద్ధరణ పై ఎంపీ మాగుంట ప్రశ్న



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 30)

గత 5 సంవత్సరాలలో, దేశం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని సాంస్కృతిక స్మారక చిహ్నాల, ప్రదేశాల స్థితిపై ప్రభుత్వ సర్వే, శిథిల చిహ్నాల పునరుద్ధరణ ప్రాజెక్టుల మంజూరు మరియు నిధుల కేటాయింపు - ఖర్చు గురించి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. ఆయన అడిగిన ప్రశ్నకు కేంద్ర సాంస్కృతిక , పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెఖావత్ సమాధానమిచ్చారు. దేశంలో మొత్తంలో భారత పురావస్తు సర్వే సంస్థ పరిధిలో రక్షిత స్మారక చిహ్నాలు మరియు ప్రదేశాలు 3,685 ఉన్నవని, నిర్ణీత సమయాలలో ఈ సంస్థ తనిఖీలు నిర్వహించి, స్మారక చిహ్నాల, ప్రదేశాల ప్రస్తుత పరిస్థితులను తెలుసుకొని, అవసరాన్ని బట్టి వాటి పరిరక్షణకు, నిర్వహణకు చర్యలు తీసుకుంటుందని, ప్రస్తుతానికి అన్ని స్మారక చిహ్నాలు, ప్రదేశాల స్థితి బాగానే ఉందన్నారు. స్మారక చిహ్నాలు మరియు ప్రదేశాల పునరుద్ధరణ ప్రాజెక్టుల క్రింద దేశం మొత్తంలో 2020-21 నుండి 2024-25 వరకు రూ.1,416.61 కోట్లు కేటాయించగా, రూ. 1,294.32 కోట్లు ఖర్చు చేయబడిందని మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 2020-21 లో రూ. 4.57 కోట్లు, 2021-22 లో రూ.5.75 కోట్లు, 2022-23 లో రూ.11.60 కోట్లు, 2023-24 లో రూ.14.70 కోట్లు మరియు 2024-25 లో రూ. 6.50 కోట్లు కేటాయించగా, మొత్తం ఖర్చు చేయబడిందని కేంద్ర మంత్రి తెలియజేశారు.

# ఏపీలో మైక్రోసాఫ్ట్ ఎక్స్‌పీరియన్స్ జోన్ ఏర్పాటు చేయాలి

నైపుణ్యం కలిగిన ఐటీ వర్క్‌ఫోర్స్‌ను అభివృద్ధి చేయడానికి ఏపీలోని టాలెంట్ పూల్‌ను ఉపయోగించుకోవాలని కోరారు. అనంతరం లోకేశ్ బృందం ఇన్ఫినియన్ సెమీ కండక్టర్స్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్‌ను సందర్శించింది. ఆ సంస్థ ప్రెసిడెంట్%ఇ%ఎండీ సీఎస్ చువాతో సమావేశమైంది. ఏపీలో ఈఎంసీలు, పారిశ్రామిక పార్కుల్లో సెమీకండక్టర్ల తయారీకి అనుబంధంగా ప్యాకేజింగ్, టెస్టింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేయాలని మంత్రి లోకేశ్ కోరారు. ఈవీ తయారీ యూనిట్లకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దఎత్తున ప్రోత్సాహకాలు అందిస్తోందని వివరించారు.

# నేడు జగన్ పర్యటన ముగిశాక కాకాణి దుర్మార్గాలు బయటపెడతా

వస్తున్నారని నిలదీశారు. జగన్ మాట విని ఎంతోమంది అధికారులు ఊచలు లెక్కపెట్టారని, జగన్ వారిని పరామర్శించకుండా, కాకాణిని పరామర్శించేందుకు నెల్లూరుకు ఎందుకు వస్తున్నట్టు అని ప్రశ్నించారు. లిక్కర్ స్కాంలో జైలుకు వెళ్లిన మిథున్ రెడ్డి, రాజ్ కెసిరెడ్డి, ధనంజయరెడ్డిలను కూడా జగన్ పరామర్శించాలని అన్నారు. "కాకాణి అక్రమాలతో ఎంతోమంది అధికారులు సస్పెన్షన్ వేటుకు గురయ్యారు... అప్పట్లో వైసీపీ ఎంపీగా ఉన్న మాగుంట శ్రీనివాసుల రెడ్డి సంతకాన్ని కూడా ఫోర్జరీ చేశారు... రేపు జగన్ పర్యటన ముగియగానే కాకాణి దుర్మార్గాలన్నీ బయటపెడతా" అని హెచ్చరించారు. కాకాణి పాపాలకు బలైన వారిని కూడా జగన్ పరామర్శించాలని సోమిరెడ్డి స్పష్టం చేశారు.

# కూటమి ప్రభుత్వంతోనే గ్రామాల్లో అభివృద్ధి వైవీబీ రాజేంద్రప్రసాద్

కల్పిస్తోందన్నారు. ఈ విషయంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని రాజేంద్రప్రసాద్ చెప్పారు.

సాంకేతిక సమస్యల వల్ల కొన్ని నిధులు సర్పంచులకు నిలిచిపోయాయని, వాటిని పరిష్కరించి నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని రాజేంద్రప్రసాద్ కోరారు. గతంలో పంచాయతీలను జగన్ నిర్వీర్యం చేశారని విమర్శించారు. సర్పంచుల వ్యవస్థను పట్టించుకోలేదని, ఒక్క రూపాయి కూడా నిధులు విడుదల చేయలేదన్నారు.

# జగన్ మూడేళ్లు పంటబీమా వాటానే ఇవ్వలేదు

ఇచ్చినా, ఇవ్వకపోయినా కేంద్రం తన వాటా జమచేసేలా మార్పులు చేశాం. రాష్ట్ర ప్రభుత్వం తన వాటాను చెల్లించడంలో జాప్యం చేస్తే వారిపై 12% వడ్డీ విధించి ఆ మొత్తాన్ని రైతుల ఖాతాలో వేసే వ్యవస్థను మోదీ ప్రభుత్వం రూపొందించింది. కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజాకర్షణ కోసం రైతుల బీమా ప్రీమియం వాటాను తామే చెల్లిస్తామని ప్రకటనలు చేశాయి. అయితే వాటా మొత్తాన్ని నిర్ధారిత సమయంలో చెల్లించ లేదు. ఏపీలో జగన్ ప్రభుత్వం మూడేళ్లు ఇవ్వనేలేదు. రైతులు నష్టపోయారు. ఇకపై ప్రభుత్వాలన్నీ నిర్దిష్ట గడువులోగా రైతుల వాటా బీమా మొత్తాన్ని చెల్లించాలి. అప్పుడే దాన్ని బీమాగా పరిగణనలోకి తీసుకుంటాం' అని కేంద్రమంత్రి స్పష్టంచేశారు. ఏపీలో ప్రధానమంత్రి ఫసల్‌బీమా యోజన, ఆర్‌డబ్ల్యూబీసీఐఎస్ కింద 2020-21 నుంచి 2024-25 మధ్యకాలంలో రూ.3,138.80 కోట్ల క్లెయిమ్‌లు రాగా అందులో చెల్లింపులు జరిపినవేమీ లేవన్నారు. ఇంకా రూ.2,592.07 కోట్ల విలువైన క్లెయిమ్‌లు పెండింగ్‌లో ఉన్నట్లు చెప్పారు. సబ్సిడీ, రైతుల ప్రీమియంలో రాష్ట్ర ప్రభుత్వం తన వాటా చెల్లించకపోవడమే ఇందుకు కారణమని శివరాజ్‌సింగ్ తెలిపారు.

# ముష్కరుల్ని మట్టుబెట్టాం..

ప్రత్యేక విమానంలో తుపాకులు పంపి..

"సులేమాన్.. లష్కర్‌కు ఎ-కేటగిరీ కమాండర్. అఫ్గానీ కూడా అదే కేటగిరీకి చెందిన ఉగ్రవాది. జిబ్రాన్ కరుడుగట్టిన ముష్కరుడు. వాంటెడ్ జాబితాలో ఉన్న ఉగ్రవాది. పహల్గాం దాడికి ముందు వీరికి ఆశ్రయం, ఆహారం అందించి అరెస్టయిన వ్యక్తులు వీరిని గుర్తుపట్టారు. అయినా సంతృప్తి చెందక.. ముగ్గురు ఉగ్రవాదుల నుంచి స్వాధీనం చేసుకున్న ఒక ఎం-9, రెండు ఏకే-47 తుపాకులను సోమవారం రాత్రి ప్రత్యేక విమానంలో శ్రీనగర్ నుంచి చండీగఢ్ పంపాం. అక్కడి కేంద్ర ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌లో పరీక్షలు చేయించాం. ఆ తుపాకుల నుంచి తూటాలు ప్రయోగాత్మకంగా నిపుణులు పేల్చి చూశారు. అనంతరం ఖాళీ తూటాలను.. పహల్గాం వద్ద లభ్యమైన వాటితో పోల్చి చూశారు. పహల్గాం ఊచకోతలో వాడింది ఈ తుపాకులేనని మంగళవారం తెల్లవారుజామున 4.46 గంటలకు ఆరుగురు ఫోరెన్సిక్ నిపుణులు వీడియోకాల్ ద్వారా నాకు తెలియజేశారు" అని అమిత్ షా పేర్కొన్నారు. ఇద్దరు ముష్కరుల వద్ద పాకిస్థానీ ఓటరు గుర్తింపు కార్డులు, ఆ దేశంలో తయారైన చాక్లెట్లు, తుపాకులు లభ్యమయ్యాయని తెలిపారు.

# జనసేన నేత మైక్ కట్ చేయాలన్న నాగబాబు..!

వ్యక్తం చేశారు. ఈమేరకు పార్టీ సీనియర్ నేత నాగబాబుకు తమ ఆవేదన వెలిబుచ్చారు. విశాఖ జిల్లా అసెంబ్లీ నియోజకవర్గాల నాయకులు, కార్యకర్తలతో జనసేన పార్టీ కార్యాలయంలో నాగబాబు సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గోపీకృష్ణ వేదికపై మాట్లాడుతూ.. విశాఖ సౌత్ ఎమ్మెల్యే జనసేన నేతే అయినా ఆధిపత్యం అంతా టీడీపీదే ఉందన్నారు. ఈ అన్యాయాన్ని పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకువెళ్ళండంటూ నాగబాబుకు విజ్ఞప్తి చేశారు. దీంతో అసహనం వ్యక్తంచేసిన నాగబాబు.. మైక్ కట్ చేసేయండంటూ అనుచరులను ఆదేశించారు.

అనంతరం నాగబాబు మాట్లాడుతూ.. కూటమి ఏర్పాటు, ఎన్నికల్లో విజయానికి చంద్రబాబు, పవన్‌కల్యాణ్, భాజపా నేతలు కృషి చేశారని చెప్పారు. పదవుల విషయంలో కార్యకర్తలు అసంతృప్తి చెందవద్దని, దామాషా ప్రకారం నామినేటెడ్ పోస్టులు వస్తాయని వివరించారు. కూటమిలోని పార్టీల నాయకులతో అపార్థాలు తలెత్తితే సమన్వయ కమిటీ చూసుకొంటుందని చెప్పారు.

ఈ విషయంలో కార్యకర్తలు స్పందించవద్దని నాగబాబు సూచించారు. ఈ కార్యక్రమంలో విశాఖ దక్షిణం ఎమ్మెల్యే, పార్టీ జిల్లా అధ్యక్షుడు వంశీకృష్ణ శ్రీనివాస్, పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు, డీసీసీబీ ఛైర్మన్ కోన తాతారావు తదితరులు పాల్గొన్నారు.

# ఏం కావాలని ఎన్టీఆర్ అడిగితే... డిగ్రీ కాలేజి అడిగాను

కాలేజీ లేకపోవడంతో కాకినాడ వెళ్లి చదువుకున్నానని వెల్లడించారు.

ఆ తర్వాత తాను టీడీపీలో చేరి తొలిసారి ఎమ్మెల్యే అయ్యాక, ఏం కావాలని ఎన్టీఆర్ అడిగారని అయ్యన్నపాత్రుడు గుర్తుచేసుకున్నారు. అప్పటికి తాను అందరికంటే చిన్న వయసు ఎమ్మెల్యేనని, తనలాగా చదువు కోసం ఎవరూ ఇబ్బంది పడకూడదని భావించి, తన నియోజకవర్గానికి డిగ్రీ కాలేజి అడిగానని వివరించారు. అక్కడ్నించి, నర్సీపట్నంను ఎడ్యుకేషన్ హబ్ గా మార్చాలన్న లక్ష్యంతో కృషి చేశానని... తన నియోజకవర్గానికి పాలిటెక్నిక్, ఐటీఐ, నర్సింగ్, బీఈడీ కాలేజి... ఇలా పలు విద్యాసంస్థలను తీసుకువచ్చానని అయ్యన్న వెల్లడించారు.

# ఆ జిల్లాలో ఆగస్టు 1 నుంచి 'నో హెల్మెట్ నో పెట్రోల్' అమలు

హెల్మెట్లు ధరించేలా, కార్లలో ప్రయాణించేవారు సీటు బెల్టులు పెట్టుకునేలా ఇండోర్‌లో ప్రచారం చేపట్టాలని ఆదేశించారు. ఈ ఆదేశాల మేరకు ద్విచక్రవాహనదారులు హెల్మెట్ లేకుండా వస్తే పెట్రోల్ బంకుల్లో ఇంధనం నిరాకరించనున్నట్లు ఇండోర్ జిల్లా మెజిస్ట్రేట్ ఆశిష్ సింగ్ వెల్లడించారు.

ఆదేశాలు ఉల్లంఘిస్తే సంబంధిత పెట్రోల్ బంకులపై చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఏడాది జైలు శిక్ష లేదా రూ. 5 వేల జరిమానా లేదా రెండూ విధించే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఇండోర్ రోడ్లపై ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై ఇటీవల మధ్యప్రదేశ్ హైకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది.

# ఆగస్టు 2న రైతుల ఖాతాల్లో రూ.3,156 కోట్లు జమ

వెంటనే ఉచిత బీమా పథకం మళ్లీ మొదలుపెట్టామని చెప్పారు. 'అన్నదాత సుఖీభవ' పథకం కింద ఆగస్టు 2న రైతుల ఖాతాల్లో రూ. 3,156 కోట్లు జమ చేస్తామని తెలిపారు. పులివెందుల రిజర్వాయర్ నీటిని రైతులకు కాకుండా తన బంధువుల కంపెనీలకు జగన్ మళ్లించారని అచ్చెన్న ఆగ్రహం వ్యక్తం చేశారు.

# సింధూ జలాల ఒప్పందం... కీలక ప్రకటన చేసిన జై శంకర్

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 30)

పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో సింధూ జలాల ఒప్పందం అమలు నిలిపివేత కొనసాగుతోందని విదేశాంగ శాఖ మంత్రి జై శంకర్ స్పష్టం చేశారు. నీరు, రక్తం కలిసి ప్రవహించలేవని ఆయన పునరుద్ఘాటించారు. బుధవారం నాడు రాజ్యసభలో ఆయన మాట్లాడుతూ, పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని విడనాడే వరకు ఈ నిలిపివేత కొనసాగుతుందని తేల్చి చెప్పారు.సింధూ జలాల ఒప్పందం కుదుర్చుకున్న సమయంలో అధికారంలో ఉన్న పాలకులు భారత రైతుల ప్రయోజనాల కంటే పాకిస్థాన్ ప్రయోజనాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చారని ఆయన విమర్శించారు. నెహ్రూ హయాంలోని తప్పిదాలను సరిదిద్దలేమని గతంలో 60 ఏళ్లు పాలించిన వారు చెబుతూ వచ్చారని, అయితే మోదీ ప్రభుత్వం వాటిని మార్చవచ్చని నిరూపించిందని అన్నారు.ఆర్టికల్ 370 రద్దు, సింధూ జలాల ఒప్పందంపై తీసుకున్న చర్యలు ఇందుకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. సింధూ జలాల ఒప్పందానికి అవసరమైన మార్పులు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. పహల్గామ్ ఉగ్రదాడికి పాల్పడిన ది రెసిస్టెన్స్ ఫ్రంట్‌ను ఐక్యరాజ్యసమితి తొలిసారి తన నివేదికలో ప్రస్తావించిందని ఆయన గుర్తు చేశారు.

# ఒక్కసారి కూడా అడుగు పెట్టలేదు.. విక్రయానికి బిల్‌గేట్స్ విలాస నౌక

24-27 తేదీలలో నిర్వహించనున్న మొనాకో యాట్ షోలో విక్రయానికి ఉంచినట్లు అంతర్జాతీయ మీడియా వర్గాలు పేర్కొన్నాయి. లిక్విడ్ హైడ్రోజన్‌తో నడిచే ఈ నౌకను 645 మిలియన్ డాలర్ల(రూ.5,629కోట్లు)కు విక్రయించనున్నట్లు తెలుస్తోంది. ఈ నౌకను రూపొందించడానికి నెదర్లాండ్స్‌కు చెందిన ఫెడ్‌షిప్ సంస్థ ఐదేళ్లు శ్రమించింది.

390 అడుగుల పొడవైన ఈ లగ్జరీ నౌకలో ఏడు డెక్‌లు, బాస్కెట్‌బాల్ కోర్టు, సినిమా థియేటర్, పలు హాట్ టబ్‌లు, ఒక ప్రైవేట్ ఆస్పత్రి, నాలుగు అంతస్థుల భవంతి, పలు కార్యాలయాలు, లగ్జరీ స్లైడింగ్ బాల్కనీలు, అనేక అతిథి క్యాబిన్లు, లైబ్రరీలు, విశాలమైన టెర్రస్ వంటి విలాసవంతమైన సదుపాయాలు ఉన్నట్లు తెలుస్తోంది. అయినప్పటికీ దానిని కొనుగోలు చేసినప్పటినుంచి ఇప్పటివరకు బిల్‌గేట్స్ ఆ నౌకలో ఒక్కసారి కూడా అడుగుపెట్టలేదని సన్నిహిత వర్గాలు పేర్కొన్నాయి. అయితే ఈ నౌకను వేలంలో గ్రీన్ ఫర్ లైఫ్ ఎన్విరాన్‌మెంటల్ సంస్థ సీఈఓ, కెనడియన్ మిలియనీర్ పాట్రిక్ డోవిగి కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపాయి.



# ఘనంగా టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్రకార్యదర్శి వరికుంట్ల అనిల్ జన్మదిన వేడుకలు

(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 30)

పొదిలి పట్టణంలోని పండు స్నేహ చికెన్ సెంటర్ షాపు వద్ద బుధవారం రాత్రి 12 గంటలకు టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్ (పండు) జన్మదిన వేడుకలు అభిమానులు, కుటుంబ సభ్యుల నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అభిమానులు పెద్ద ఎత్తున బాణా సంచా కాల్చి సంబరాలు చేశారు. అభిమానులు ఏర్పాటు చేసిన భారీ కేక్ ను అనిల్ కట్ చేసి అందరికి అందించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ అనిల్ రాబోయే రోజుల్లో రాజకీయాల్లో మంచి గుర్తింపు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం పలువురు అనిల్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.







షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు · తెలుగు దినపత్రిక
ప్రకాశం



# టంగుటూరు టోల్‌ప్లాజా వద్ద వాహన తనిఖీ

## రూ.49,45,000 నగదు స్వాధీనం చేసుకున్న అధికారులు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 30)

ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏసీ ఒంగోలు సూచనల మేరకు ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందం టంగుటూరు టోల్ ప్లాజా వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుంది. ఈ క్రమంలో (తరువాయి 4లో...)

# వరదల నేపథ్యంలో అధికారులకు సూచనలు

## జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, జులై 30)

వరదల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చర్యల పై జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి అధికారులకు పలు సూచనలు చేశారు. బుధవారం కొల్లూరు, మండల రెవెన్యూ అధికారి కార్యాలయంలో ఆయన లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రకాశం బ్యారేజీకి అధిక సంఖ్యలో వరదనీరు వస్తుండటం వలన వరదల కారణంగా ఎటువంటి ప్రాణనష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులకు తెలిపారు. శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టులలో నీటిమట్టం పెరుగుతున్నందువలన, అక్కడి నుండి నీటిని దిగువ ప్రాంతాలకు వదులుతున్నారని ఆయన తెలిపారు. ప్రకాశం బ్యారేజీలో ప్రస్తుతం 87 వేల క్యూసెక్కుల నీరు ఉన్నదని అది ఏ సమయంలోనైనా 3 లక్షలకు వచ్చే ప్రమాదం ఉందని ఆయన తెలిపారు. ప్రస్తుతానికి ఈ ప్రవాహం వలన ఎటువంటి ప్రమాదం లేదని ఆయన అన్నారు. డామ్ లన్ని పూర్తిగా నిండు జలకలతో ఉన్నాయని ఆయన తెలిపారు. వర్షాకాలం వచ్చి కేవలం 40 రోజులు మాత్రమే గడిచినదని,ఇంకా వర్షాకాలం రెండు నెలలు పైన ఉన్నందున ఏ సమయంలోనైనా వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. వర్షాలు పడినట్లయితే ఏ సమయంలోనైనా వరదలు వచ్చే ప్రమాదం ఉందన్నారు. వర్షాకాలం ముగిసే వరకు అధికారులకు ఎటువంటి సెలవులు మంజూరు చేయబడవని, అధికారులందరూ ప్రధాన కార్య స్థానం లోనే నివాసం ఉండాలని ఆయన అన్నారు. కృష్ణానది బాపట్ల జిల్లాలో చిలువూరు లంక దగ్గర ప్రవేశించి రేపల్లెలో లంక వాణి దిబ్బ దగ్గర సముద్రంలో కలుస్తుందని ఆయన అన్నారు. జిల్లాలో 67 కిలోమీటర్లు కరకట్ట ఉన్నదని ఆయన తెలిపారు. ఈ కరకట్టు కు గత సంవత్సరం 11 లక్షల 43 వేల క్యూసెక్కుల వరద నీరు రావడం వలన లంక గ్రామాలన్ని నీటముడిగాయని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యుల సూచనల మేరకు జాగ్రత్తలు తీసుకొని ఒక్క ప్రాణం నష్టం కూడా జరగకుండా చర్యలు తీసుకోవడమైనదని ఆయన అన్నారు. జిల్లాలో విస్తరించిన 67 కిలోమీటర్ల కరకట్టపై ప్రతి 2 కిలోమీటర్లకు ఒక ఇంజనీర్, గ్రామ సచివాలయ సిబ్బంది, పోలీసు సిబ్బందికి విధులు కేటాయించాలని రెవెన్యూ డివిజన్ అధికారికి ఆయన సూచనలు జారీ చేశారు. ఈ సిబ్బంది వారికి కేటాయించిన 2 కిలోమీటర్ల కరకట్టు పై పర్యవేక్షిస్తూ, కరకట్టు ఎక్కడ బలహీనంగా ఉందో గుర్తించి అధికారులకు తెలియజేయాలన్నారు. బలహీనంగా ఉన్న కరకట్టు ను బలోపేతం చేయడానికి రిజర్వ్ కన్జర్వేషన్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. రేపల్లె డివిజన్లో లంక గ్రామాల్లో 30 నివాస ప్రాంతాలు ఉన్నాయని, అందులో 30 వేల మంది ప్రజల నివసిస్తున్నారని, 9 వేల కుటుంబాలు ఉన్నాయని ఆయన అన్నారు. ముందుగా రిలీఫ్ కేంద్రాలను గుర్తించాలన్నారు.కరకట్టు దగ్గరలో నివసించే ప్రజల్లో చిన్నపిల్లలు, పెద్దవాళ్ళు, రోగులు, గర్భిణీ స్త్రీలు ఎంతమంది ఉన్నారో ఆ లెక్కల ప్రకారం వారిని రిలీఫ్ సెంటర్లో ఎంతమంది ఉంచాలో ముందుగా వాటి లెక్కలను సిద్ధం చేయాలన్నారు. రిలీఫ్ కేంద్రాలలో మంచినీటి వసతి, అక్కడ వారికి కావలసిన వసతులను సిద్ధం చేయాలన్నారు. వారిని రిలీఫ్ కేంద్రాలకు తీసుకొని వెళ్ళటానికి రవాణా సౌకర్యాలను కూడా ముందుగా చూడాలన్నారు. రిలీఫ్ సెంటర్లో ఒక మండల అధికారి,సచివాలయ సిబ్బంది ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కరకట్టు పరిసర ప్రాంతాల్లో నివసించే వారికి ఆహార పదార్థాలు అందించుటకు ప్రతి 30 మందికి ఒక చిన్న బోటు ఏర్పాటు చేయాలన్నారు. గ్రామ సభల ద్వారా ప్రజలకు వరదల గురించి తెలియజేసి వారికి అవగాహన కల్పించాలని రెవెన్యూ డివిజన్ అధికారికి ఆయన సూచనలు జారీ చేశారు. మొదటి ప్రమాద హెచ్చరిక వెలుబడిన వెంటనే ఎన్డీఆర్ఎఫ్, ఎస్ డి ఆర్ ఎఫ్ సిబ్బందిని పిలిపించుటకు చర్యలు తీసుకోవాలని ఆయన ఆర్డిఓ కు సూచించారు. ప్రతి లంక గ్రామంలో 25 మంది జి ఎస్ డబ్ల్యూ సిబ్బంది, 10 మంది పోలీసులు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వరదలు ఏ సమయంలో వచ్చిన ఎటువంటి ప్రాణ నష్టం, పశు నష్టం జరగకుండా గత వరదల అనుభవాలను దృష్టిలో ఉంచుకొని అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ లైన్ డిపార్ట్మెంట్ అధికారులకు సూచించారు. ఎక్కడైనా ఏ పొరపాటు జరిగిన సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. వరదల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వరదల అనంతరం (తరువాయి 4లో...)



# పార్టీకి పూర్వ వైభవం తెస్తాం

## చింతలచెరువు



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జులై 30)

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి జిల్లాలో పూర్వ వైభవం తెస్తామని రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి హామీ ఇచ్చారు. బుధవారం తాడేపల్లిలోని జగన్ క్యాంపు కార్యాలయంలో జగన్‌ను చింతలచెరువు కలిశారు. ఈ సందర్భంగా వారి మధ్య జిల్లా రాజకీయాలు, జిల్లాలో పార్టీ పరిస్థితి పై చర్చించినట్లు సమాచారం. జిల్లా పార్టీ అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి పర్యవేక్షణలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని చింతలచెరువు జగన్‌కు వివరించారు. దర్శి నియోజకవర్గంతో పాటు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో వైసీపీ బలోపేతానికి బూచేపల్లి శక్తివంచన లేకుండా కృషి చేస్తారన్నారు. 2029 ఎన్నికల్లో కనిగిరితో పాటు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో వైసీపీ గెలుపే లక్ష్యంగా కృషి చేస్తామన్నారు. రాజకీయ దళారులను దూరంగా పెడితే పార్టీ మరింత బలోపేతం అవుతుందని జగన్ దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. వైసీపీ పాలనలో నామినేటెడ్ పోస్టుల ఎంపికలో ప్రజాబలం లేని చోటా నాయకలకు పెద్ద పదవి ఇచ్చి పార్టీకి నష్టం జరిగిందన్న విషయాన్ని పార్టీ అధినేత జగన్ దృష్టికి తీసుకెళ్ళినట్లు సమాచారం... వైసీపీ పాలకులు కొందరు టీడీపీతో అంటకాగుతూ పార్టీకి వెన్నుపోటు పొడుస్తున్నారని జగన్ ఆవేదన వ్యక్తం చేసినట్లు సమాచారం. పీసీపల్లి ఎంపిపి జఘన్యతో పాటు ఆ పార్టీ ఎంపిటిసిలు కొందరు టీడీపీతో కుమ్మక్కైనట్లు పార్టీ వర్గాల ద్వారా చేరినట్లు సమాచారం. పీసీపల్లి మండలంలో వైసీపీకి చెందిన ఎంపిపి, కొందరు ఎంపిటిసిలు తెలుగుదేశమా లేక వైసీపీనా అనే చర్చ కనిగిరి నియోజకవర్గంలో జోరుగా సాగుతోంది. పీసీపల్లి మండలం పెద అలవలపాడుకు చెందిన ఓ వైసీపీ నాయకుడు టీడీపీ నాయకుల నుండి దాడులను ఎదుర్కొనేందుకు టీడీపీ ముఖ్య నేతతో కుమ్మక్కు కావడం గమనార్హం.

# ఆగస్టు 2న సీఎం చంద్రబాబు దర్శి పర్యటన

## తూర్పు వీరాయపాలెంలో అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభ కార్యక్రమానికి సీఎం హాజరు

## ఏర్పాట్లను పర్యవేక్షించిన జిల్లా మంత్రి డోలా, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, దర్శి టిడిపి ఇన్‌ఛార్జి డాక్టర్ లక్ష్మీ



(షణ్ముఖ వెలుగు, దర్శి ఇన్‌ఛార్జి, జులై 30)

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆగస్టు 2వ తేదీన దర్శి నియోజకవర్గంలో అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ప్రకటించారు. దర్శి మండలం తూర్పు వీరాయపాలెం గ్రామంలో అన్నదాత సుఖీభవ పథకాన్ని ప్రారంభించి రైతుల అకౌంట్లో నగదు జమ చేస్తారని తెలిపారు. సూపర్ సిక్స్ హామీలలో భాగంగా రైతుల సంక్షేమం కోసం రైతుల అభివృద్ధి కోసం ఇచ్చిన మాట ప్రకారం అన్నదాత సుఖీభవ పథకం ప్రకాశం జిల్లాలో దర్శి నియోజకవర్గంలో ప్రారంభించడం ఒక శుభ పరిణామం. ఈ కార్యక్రమంలో రైతులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ సందర్భంగా గౌరవ మంత్రి స్వామి మాట్లాడుతూ మనది అభివృద్ధి ప్రభుత్వం, ఇచ్చిన మాట నిలుపుకునే ప్రభుత్వం అని, ఏడాది కూటమి పాలనలో ప్రతి హామీని అమలు చేస్తూ ముందుకు వెళ్లామని ఆయన ప్రకటించారు. అందులో భాగంగానే అన్నదాత సుఖీభవతో 4 విడతలుగా రైతులకు 20వేల రూపాయల నగదు అందజేయడం జరుగుతుంది అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నగదుకు తోడు రాష్ట్ర ప్రభుత్వం మరో 14 వేల రూపాయలు జోడించి ఇవ్వడం జరుగుతుందని, ఇందులో భాగంగా తొలి విడతగా 7000 రూపాయలు నగదు రేపు ఆగస్టు 2వ తేదీన ముఖ్యమంత్రివర్యులు మన దర్శిలో రైతుల అకౌంట్లకు జమ చేయబోతున్నానన్నారు. అందుకు సంబంధించి ఏర్పాట్లను పరిరక్షించేందుకు దర్శి మండలం, తూర్పు వీరాయపాలెం వచ్చామని ఆయన వివరించారు. ఈ సందర్భంగా మంత్రి స్వామి మాట్లాడుతూ రైతుల అభివృద్ధి కోసం మన ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని, బర్లి పొగాకు కొనుగోలు, మామిడి రైతులను ఆదుకోవడం, ధాన్యం రైతులకు బకాయిలు ఇవ్వడం, ఆయిల్ ఫామ్ రైతులను ఆదుకోవడం, మిర్చి రైతులను ఆదుకోవడం, ఇలా రైతుల కోసం మన కూటమి ప్రభుత్వం, మన ప్రియతమ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు గారు, ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ గారు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. అదే స్ఫూర్తితో అభివృద్ధి ప్రభుత్వాన్ని ముందుకు తీసుకువెళ్లాలన్నారు. ఆగస్టు 15వ తేదీ నుండి మహిళలకు ఇచ్చిన హామీ ప్రకారం ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభిస్తున్నామన్నారు. (తరువాయి 4లో...)





# ఆగస్టు 2న సీఎం చంద్రబాబు దర్శి పర్యటన

అదే విధంగా గురుకుల పాఠశాలలో ఉత్తమ విద్యా ఫలితాలు వస్తున్నాయని, అది చూసి ఓర్వలేక వైసీపీ అల్లరి మూకలు గురుకుల పాఠశాలలో కండువాలు వేసుకుని వీరంగం సృష్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మన కూటమి ప్రభుత్వం వచ్చాక ఏడాది కాలంలో 300 కోట్ల రూపాయలను గురుకుల పాఠశాల అభివృద్ధికి ఖర్చు చేశామన్నారు. అయితే నేడు వైసిపి సైకో మూకలు చేసిన దాడి చాలా బాధాకరమన్నారు. తిరువూరులో, వైజాగ్ లో పాఠశాలలోకి వెళ్లి వీరంగం సృష్టించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏదైనా ప్రతిపక్షం మంచి సలహాలు ఇవ్వాలి కానీ, యుద్ధం చేసి భయభ్రాంతులు సృష్టించకూడదని ఆయన స్పష్టం చేశారు, అల్లర్లు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. మంచి ప్రభుత్వాన్ని ప్రజల ఆదరిస్తుంటే చూసి ఓర్వలేక ఇలాంటి విధ్వంశాలకు తెగబడుతున్నారని ఆయన ధ్వజమెత్తారు. దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ మాట్లాడుతూ ఏడాది కూటమి పాలన అద్భుత విజయాల నుండి నేడు సూపర్ సిక్స్ పథకాలలో ఒకటైన అన్నదాత సుఖీభవ అమలు పథకం దర్శి లో ప్రారంభించడం, ఈ ప్రాంత ప్రజానీకం తరఫున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అన్నారు. దర్శి మండలం తూర్పు వీరాయపాలెం గ్రామంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు అవకాశం ఇచ్చిన మంత్రి స్వామి, జిల్లా కలెక్టర్, జిల్లా అధికార యంత్రాంగానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటనలో పెద్ద ఎత్తున ప్రజానీకం పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ముఖ్యమంత్రి పర్యటన కోసం బుధవారం మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి, కలెక్టర్ తమీమ్ అన్సారియా, టిడిపి ఇన్చార్జ్ గొట్టిపాటి లక్ష్మి, యువనేత లలిత్ సాగర్ లు ముఖ్యమంత్రి పర్యటన ఏర్పట్ల పర్యవేక్షణలో దాదాపు 5 గంటల పాటు హెలిపాడ్ ప్రాంతాన్ని పరిశీలించారు. చివరకు తూర్పు వీరాయపాలెం గ్రామంగా నిర్ణయించి సమీపంలో హెలిపాడ్ స్థలాన్ని కూడా ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో యువనేత కడియాల లలిత్ సాగర్, మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి మార్కెట్ యాడ్ చైర్మన్ దారం నాగవేణి, సుబ్బారావు, పోలీస్, రెవిన్యూ, వ్యవసాయ, మున్సిపల్ శాఖ, తదితర శాఖల అధికారులు వీరితోపాటు ఉన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని మండల పార్టీ అధ్యక్షులు, వివిధ హెూదాల్లో ఉన్న టిడిపి నాయకులు, కూటమి శ్రేణులు ఉన్నారు.












## పొలంపిలుస్తోంది కార్యక్రమం





(షణ్ముఖ వెలుగు, నూజండ్ల, జులై 30)

మండలంలోని ఉప్పలపాడు రైతు సేవా కేంద్రం పరిధిలో ఉప్పలపాడు మరియు తెల్లబాడు గ్రామాలలో నూజండ్ల వ్యవసాయ విస్తరణ అధికారి ఎల్ ఎలీషా రైతులకు పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన పంటలలో సిఫార్సు చేయబడిన కలుపు మందులు, మోతాదు వివరాలు, జీవన ఎరువులు వ్యవసాయంలో వాటి ప్రాముఖ్యత, పంట అవశేషాలా యాజమాన్యం, నేల ఆరోగ్య పరిరక్షణ, ట్రైకోడెర్మా విరిడి వాడకం, పంటలలో విత్తన శుద్ధి వలన ఉపయోగాలు, మిరప పంటను కొత్తగా ఆశిస్తున్న నల్ల తామర పురుగు, యాజమాన్య పద్ధతులు, మిరపలో రసం పీల్చు పురుగులు, తెగుళ్ళ వాటి యాజమాన్యం, ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో వివిధ పంటల సాగులో పాటించవలసిన విధానాలు, వేప సంబంధిత మందుల వాడకం, ఉపయోగాలు, పంట పొలాలలో జిగురు అట్టలు వాడకం, పల్నాడు జిల్లాలో పంటల భీమా వర్తించు పంటలకు ప్రీమియం డబ్బు విలువ మొత్తం, పంటల భీమా ప్రీమియం చెల్లించు విధానము గురించి రైతులకు తెలియచేశారు. మిరప, కంది, వరి పంటలలో అధిక దిగుబడులు సాధించటానికి రైతులు పాటించవలసిన యాజమాన్య పద్ధతులు గురించి తెలియచేశారు. కంది పంటలో వెర్రి తెగులు నివారణ కోసం ముందుగా చేపట్టవలసిన చర్యలు గురించి తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ఉప్పలపాడు పంచాయితీ కార్యదర్శి రవీంద్ర, గ్రామ వ్యవసాయ సహాయకులు పి గురునాసరు, తెల్లబాడు గ్రామ పెద్ద మల్లేశ్వరరావు, అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

## బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలులో నాణ్యత ప్రమాణాలను పాటించాలి

### ఏపీఎస్‌డబ్ల్యూ సి వేర్ హౌసింగ్ కార్పొరేషన్ రాష్ట్ర మేనేజింగ్ డైరెక్టర్ సునీత





(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, జులై 30)

బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలులో నాణ్యత ప్రమాణాలను పాటించాలని ఏపీ ఎస్ డబ్ల్యూ సి వేర్ హౌసింగ్ కార్పొరేషన్ రాష్ట్ర మేనేజింగ్ డైరెక్టర్ సునీత స్పష్టం చేశారు. జిల్లాకు తొలిసారిగా వచ్చిన ఆమెకు బాపట్లలో ఘన స్వాగతం లభించింది. జిల్లా ఇంచార్జ్ సంయుక్త కలెక్టర్, డిఆర్ఓ జి గంగాధర్ గౌడ్ ఎండిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛంతో అభినందనలు తెలిపారు. బాపట్ల, చీరాల, పర్చూరు మండలాలలో బుధవారం ఆమె విస్తృతంగా పర్యటించారు. బాపట్ల పట్టణంలోని మార్కెట్ యార్డు లోని గోదామును ఆమె పరిశీలించారు. చీరాల మార్కెట్ యార్డు గోదాము, కొనుగోలు కేంద్రం, పర్చూరు మండలంలో కొనసాగుతున్న కొనుగోలు కేంద్రం, మార్కెట్ యార్డు గోదాము, ఎస్ డబ్ల్యూ సి గోదాములను ఆమె పరిశీలించారు. బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలు కేంద్రాలు, గోదాములలో నిల్వ చేసిన పొగాకును ఆమె పరిశీలించారు. ప్రభుత్వం కొనుగోలు చేస్తున్న బ్లాక్ బర్లీ పొగాకును భద్రంగా నిల్వ చేయాలని ఎండి సునీత తెలిపారు. రైతుల నుంచి పొగాకు కొనుగోలు చేసే సమయంలో అధికారులు తేమ శాతాన్ని కచ్చితంగా పరిశీలించాలన్నారు. ప్రభుత్వ నిబంధనలు క్షేత్రస్థాయిలో అమలవుతున్నాయా లేదా పరిశీలించాలన్నారు. మార్క్ ఫెడ్ ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేస్తున్న పొగాకును ఎప్పటికప్పుడు గోదాములలో భద్రపరచాలన్నారు. గోదాముల నిల్వ సామర్థ్యం ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. జిల్లాలో ఉన్న గోదాములు నిండితే ఇక్కడ ఉన్న పొగాకును పొరుగు జిల్లాలలోని గోదాములకు తరలించాలన్నారు. ముందస్తుగానే గోదాములను ఎంపిక చేసుకుని వివరాలు సిద్ధంగా ఉంచుకోవాలని ఆమె సూచించారు. ఆమె వెంట మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్ కరుణశ్రీ, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి రమేష్ బాబు, తదితరులు ఉన్నారు.

## మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డి పర్యటన సందర్భంగా జన సమీకరణ చేసినా పోలీసు ఆంక్షలు ఉల్లంఘించినా చర్యలు

### కందుకూరు సీఐ వెంకటేశ్వరరావు



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జులై 30)

మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి నెల్లూరు జిల్లా పర్యటన సందర్భంగా నెల్లూరు పోలీస్ వారు విధించిన ఆంక్షలను,ఉల్లంఘించిన వారి పై చర్యలు తప్పవని కందుకూరు సీఐ వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ నెల 31న మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి నెల్లూరు పర్యటన సందర్భంగా కందుకూరు సర్కిల్ ప్రాంతంలోని కందుకూరు మండలం, ఉలవపాడు మండలం లోని ప్రజలకు, వైసీపీ నాయకులకు, కార్యకర్తలకు పోలీస్ వారి హెచ్చరిక జారీ చేసారు. ప్రజలు గుంపులు గుంపులుగా వెళ్ళటం, రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయటం, వివాదాస్పద ఫ్లెక్సి లు ఏర్పాటు చేసిన, పర్యటనకు జన సమీకరణ చేసి ప్రైవేటు ట్రావెల్స్ ద్వారా జనాన్ని తరలించటం చేసిన,అలాగే ప్రజలు ర్యాలీగా నెల్లూరుకి బయలుదేరిన అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## జగన్మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు

(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, జులై 30)



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా ప్రకాశం జిల్లా కు చెందిన సీనియర్ నాయకులు బొట్లా రామారావును నియమించారు. ఈ సందర్భంగా బుధవారం మధ్యాహ్నం తాడేపల్లి లోని వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యాలయం లో వైఎస్సార్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్‌రెడ్డిని బొట్లా రామారావు మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేసారు. ఆయన తో బొట్లా రామారావు మాట్లాడుతూ తన పై నమ్మకం ఉంచి రాష్ట్ర కార్యదర్శిగా నియామకం చేసి తమరు ఎంతో గౌరవించారన్నారు. తాను శక్తి వంచన లేకుండా పార్టీ అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తానని, మరలా మిమ్ములను ముఖ్యమంత్రిని చేసుకునేందుకు పార్టీ కార్యకర్తలు, ప్రజలతో మమేకమై పార్టీని బలోపేతం చేసి మంచి ఫలితాలు సాధించే విధంగా పార్టీ ఆదేశాలు, పెద్దల సూచనల మేరకు ప్రణాళికా బద్ధంగా పనిచేస్తానని చెప్పారు. జగన్ మోహన్‌రెడ్డి మనస్ఫూర్తిగా తన ఆశీస్సులు ఉంటాయని శుభాకాంక్షలు చెప్పారని రామారావు తెలిపారు.

## వరదల నేపథ్యంలో అధికారులకు సూచనలు

తీసుకోవలసిన చర్యలు గురించి కొల్లూరు, భట్టిప్రోలు, రేపల్లె మండల సర్పంచులతో జిల్లా కలెక్టర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సర్పంచులు గత సంవత్సరం వచ్చిన వరదల కారణంగా ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని ఈసారి వరదలు వచ్చిన వెంటనే ప్రజలందరూ రిలీఫ్ సెంటర్ లకు వచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని సర్పంచులు కలెక్టర్ కు తెలిపారు. గత వరదల్లో నష్టపోయిన వారికి నష్టపరిహారము కొంతమందికి ఇప్పటివరకు అందలేదని, వాటిని వెంటనే మంజూరు చేయాలని వారు జిల్లా కలెక్టర్ కు విన్నవించుకున్నారు. చౌక ధర దుకాణాల డీలర్లు వారికి ఇచ్చిన బియ్యమును త్వరగా పంపిణీ చేయాలని, రాబోవు నెలకు సంబంధించి ముందుగా బియ్యం అందజేయడం జరుగుతుందని, వాటిని తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన చౌకధర దుకాణా డీలర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి అమీర్ భాష, రేపల్లె రెవెన్యూ డివిజన్ అధికారి రామలక్ష్మి, రేపల్లె ఎమ్మార్వో శ్రీనివాసరావు, కొల్లూరు ఎమ్మార్వో వెంకటేశ్వరరావు, భట్టిప్రోలు ఎమ్మార్వో శ్రీనివాస రావు, రేపల్లె డివిజన్ ఎంపీడీవోలు, ఈవోపీఆర్డీలు, ఇరిగేషన్ శాఖ ఈఈ లు, డిఈ లు, ఎఈలు, తదితరులు పాల్గొన్నారు.

## టంగుటూరు టోల్‌ప్లాజా వద్ద వాహన తనిఖీ

భాగంగా బుధవారం అక్రమంగా రవాణా చేస్తున్న రూ.49,45,000 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఏపిఎస్‌ఆర్టీసిలో పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెం నుంచి నెల్లూరు వెళుతున్న గొర్లసాయి మణికంఠ, శ్రీనివాసరావుల వద్ద ఈ నగదు లభ్యమైంది. దీంతో పోలీసులు సదరు వ్యక్తిని అదుపులోకి తీసుకుని, అనంతరం టంగుటూరు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ దాడిలో ఎన్‌ఫోర్స్‌మెంట్ టీం పాల్గొన్నారు.

## వృద్ధులు మన సమాజానికి అనుభవ గనులు జిల్లా రెవెన్యూ అధికారి బి చిన ఓబులేసు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 30)

వృద్ధులు మన సమాజానికి అనుభవ గనులు అని జిల్లా రెవిన్యూ అధికారి బి చిన ఓబులేసు అన్నారు. దివ్యాంగులు, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో అన్ని శాఖల జిల్లా అధికారులకు బుధవారం ప్రకాశం భవనంలో జరిగిన ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. " తల్లిదండ్రులు మరియు వయోవృద్ధుల పోషణ, సంక్షేమ చట్టం - 2007 మరియు స్టేట్ రూల్స్ 2011 " పై రీజనల్ రిసోర్స్ శిక్షణ కేంద్రంతో కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ బిడ్డలు తమ ఆస్తులను తీసుకున్నారుగానీ తమ పోషణ గురించి పట్టించుకోవటం లేదని గ్రీవెన్స్ కార్యక్రమంలో సైతం ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. సమాజంలో ఇలాంటి ధోరణ సరికాదన్నారు. వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను చూసుకోవటం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. వారి పోషణ, సంరక్షణను విస్మరించటం సరికాదన్నారు. చట్ట ప్రకారం కూడా ఇది శిక్షార్హమైన నేరమని చెప్పారు. ఆయా చట్టాలపై జిల్లా అధికారులు అందరూ అవగాహన కలిగి ఉండాలని ఆయన సూచించారు. బాధితులుగా ఉన్న వృద్ధులు సహాయం కోసం ఎదురుచూస్తున్నట్లయితే న్యాయపరంగా వారికి ఉన్న అవకాశాలను తెలియజేయడంతో పాటు వయోవృద్ధుల సంక్షేమ శాఖ దృష్టికి కూడా తీసుకురావాలని డిఆర్ఓ చెప్పారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు సువార్త, ఒంగోలు ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న, డిఎంహెచ్వో వెంకటేశ్వర్లు, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం. నాగేశ్వరరావు, రీజినల్ రిసోర్స్ శిక్షణ కేంద్రం ప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.





## వైసీపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు జన్మదిన వేడుకలు



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జులై 30)

మార్కాపురం పట్టణంలో వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, వైఎస్ఆర్సిపి మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి అన్నా వెంకట రాంబాబు ముందస్తు జన్మదిన సందర్భంగా బుధవారం మార్కాపురంలోని వైఎస్ఆర్సిపి కార్యాలయంలో వారి జన్మదిన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైఎస్సార్ సీపీ బీసీ నాయకులు పిన్నిక లక్ష్మీప్రసాద్ యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు చెంచిరెడ్డి, కొండయ్య, పలువురు రాష్ట్రస్థాయి పార్టీ నాయకులు, కౌన్సిలర్లు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

# చంద్రబాబుతోనే రాష్ట్ర ప్రగతి

## ప్రజల సంతోషమే ప్రభుత్వ లక్ష్యం

### సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు







(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జులై 30)

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఏ రాష్ట్రంలో లేని సంక్షేమం ప్రజలకు అందుతుందని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలియజేశారు. కందుకూరు పట్టణం లోని 15వ వార్డు పోతురాజు మిట్ట ఇస్లాంపేట ప్రాంతాల్లో బుధవారం సాయంత్రం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం జరగా కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు హాజరయ్యారు. వార్డు లోని ప్రతి ఇంటికి తిరుగుతూ వారి యోగక్షేమాలు తెలుసుకుంటూ, సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ప్రజలను అడిగి తెలుసుకుంటున్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించాలని లక్ష్యంతో ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు పనిచేస్తున్నారని తెలిపారు... కూటమి ప్రభుత్వం ఏర్పడిన తొలి సంవత్సరంలో జరిగిన సంక్షేమం మరియు అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ పార్టీ నాయకులతో కలిసి కరపత్రాలు పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రగతి మీ బిడ్డల భవిష్యత్తు కోసం చంద్రబాబు నాయుడు గారు కష్టపడుతున్నారని వాస్తవాన్ని ప్రజలు గుర్తించాలని, రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొచ్చేందుకు యువ నాయకులు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ గారు ఎంతో కష్టపడుతున్నారని తెలిపారు. సుదీర్ఘకాలం ఒకే ప్రభుత్వం సమర్థవంతమైన నాయకత్వంతోనే పేదల జీవితాల్లో గొప్ప మార్పు వస్తుందని, రాష్ట్రం కూడా అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే పునరుద్ఘాటించారు. గత ప్రభుత్వంలో అమ్మఒడి అందరికీ ఇస్తామని చెప్పి మోసం చేసి ఒకరికే పరిమితం చేశారన్నారు..కానీ కూటమి ప్రభుత్వంలో సూపర్ సిక్స్ పథకాల్లో ఇచ్చిన హామీలో భాగంగా ఇంట్లో ఎంతమంది ఉంటే అంత మందికి తల్లి వందనం పథకం అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికి అని తెలిపారు.. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో భాగంగా తల్లికి వందనం దీపం పథకం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అన్న క్యాంటీన్లు పునరుద్ధరణ యువతకు ఉద్యోగుల హామీలను అమలు చేసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. ముందుగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే పోతురాజు స్వామి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.. వార్డు నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, వార్డు అధ్యక్షుడు షేక్ ఖలీల్, వార్డు నాయకులు షేక్ సలాం, భాష, అబ్దుల్ రెహమాన్, రఫీ, గౌస్ బాషా, సుభాని, రసూల్ పార్టీ నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు, ఉప్పుటూరి శ్రీనివాసరావు, ముచ్చు శ్రీను, చిలకపాటి మధుబాబు, వడ్డెళ్ళ రవిచంద్ర, షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్, కూనం నరేంద్ర, షేక్ గౌస్ బాషా, షేక్ రూబీ, ఫిరోజ్, కల్లూరి శైలజ, మోసంగి ప్రసాద్, భవనాసి వెంకటేశ్వర్లు, షేక్ జియవుద్దీన్, మూసా, ఖాదర్ బాషా, భవనాసి వెంకటేశ్వర్లు గుమ్మ శివ అత్తంటి శివకృష్ణ మచ్చ మనోహర్, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# పామాయిల్, ఉద్యానపంటలతో రెట్టింపు ఆదాయాలు

### మెగా పామాయిల్ ప్లాంటేషన్ ప్రోగ్రాంలో చీఫ్ విప్ జీవీ






(షణ్ముఖ వెలుగు, వినుకొండ, జులై 30)

రాష్ట్రంలోని పామాయిల్, ఉద్యాన పంటలతో రెట్టింపు ఆదాయాలు వచ్చే అవకాశాలు ఉన్నాయ ని, వాటిని రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు పిలుపునిచ్చారు. ప్రతి ఎకరాకు రూ. లక్ష నుంచి లక్షన్నర వరకు ఆదాయంతో మెరుగైన గిట్టుబాటు ధరలు ఇచ్చే పామాయిల్ సాగుని అందిపుచ్చుకోవాలని ఆయన కోరారు. ఈ పంటలో చిన్న రైతులకు రూ.57వేల సాయం అందుతుందని, 90శాతం రాయితీతో డ్రిప్ ఇరిగేషన్ సామాగ్రి ఇస్తున్నారని, మొక్కలు ఉచితంగా అందిస్తున్నారని, ఎరువులు వేసేందుకు, గుంతలు తీసేందుకు కూడా ప్రభుత్వమే డబ్బులు ఇస్తోందన్నారు. వినుకొండ నియోజకవర్గం, ఈపూరు మండలం, ముప్పాళ్లలో మెగా పామాయిల్ ప్లాంటేషన్ ప్రోగ్రాం, రైతుల అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అధికారులు పామాయిల్ సాగు పద్ధతు లు, తెగుళ్ల నివారణ, మార్కెటింగ్ అవకాశాలపై అవగాహన కల్పించారు. అనంతరం జీవీ మాట్లా డుతూ పామాయిల్ తక్కువ నీటితో ఎక్కువ దిగుబడి అందిస్తుందని తెలిపారు. వరిసాగుతో ఆదాయం తక్కువ ఉంటున్న నేపథ్యంలో రైతుల తలసరి ఆదాయం పెంచేందుకు పామాయిల్, ఉద్యానపంటల సాగు ఎంతో అవసరమన్నారు. ఏలూరు, పశ్చిమగోదావరి, తూర్పు గోదావరి జిల్లాల్లో పామాయిల్ అత్యధికంగా సాగు అవుతోందన్న ఆయన పల్నాడు జిల్లా కూడా ఆ జాబి తాలో ముందు వరసలో నిలవాలని ఆకాంక్షించారు. దేశంలో అత్యధికంగా పామాయిల్ ఎగుమతి చేస్తున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అన్న జీవీ... పల్నాడు ప్రాంతంలోనూ పామాయిల్ సాగుకు ఎంతో అనుకూలమైన నేలలు ఉన్నట్లు తెలిపారు ఈపూరు మండలం మొత్తం వాటిని ప్రోత్సహిస్తామ న్నారు. పామాయిల్ సాగుకు ముందుకు వచ్చిన రైతులు అందరికీ అభినందనలు తెలిపారు.

**ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణం చంద్రబాబుతోనే :** ఈ సందర్భంగానే ముఖ్యమంత్రి చంద్రబాబు సింగపూర్ యాత్ర ఎంతో విజయవంతం అయ్యిందమైందన్నారు. ఆ ఒప్పందాల ద్వారా అమరావతి, విశాఖ సహా వివిధ ప్రాంతాల్లో పెద్దఎత్తున పరిశ్రమలు, వేలాదిమందికి ఉద్యోగాలు రానున్నట్లు తెలిపారు. జగన్ ప్రభుత్వంలో రాష్ట్ర ప్రతిష్ఠ, ప్రజల ఆదాయం, పరిశ్రమలు అన్ని కూల్చడం తప్ప ఇలా నిలబెట్టడం సాధ్యం కాలేదని ఎద్దేవా చేశారు . ఆంధ్రప్రదేశ్ బ్రాండ్‌ను తిరిగి బలంగా నిలబెట్టాలన్న సీఎం చంద్రబాబు ప్రయత్నాలకు దేశ విదేశాల నుంచి మద్దతు లభిస్తోందని, సింగపూర్ పర్యటన సానుకూల ఫలితాలే అందుకు నిద ర్శనమన్నారు. సులభతర వాణిజ్యంలో జగన్ రాష్ట్రాన్ని 19వ స్థానానికి పడేస్తే చంద్రబాబు 4వ స్థానానికి తీసుకుని వచ్చారని, ఆ కృషి, నమ్మకాన్ని గుర్తిస్తునే వివిధ కంపెనీలు తిరిగి ఏపీలో పెట్టుబడులు పెడుతున్నాయని తెలిపారు. ఏపీ బ్రాండ్ బిల్డింగ్‌కు ఇది ఆరంభం మాత్రమే అన్న జీవీ భవిష్యత్‌లో మరిన్ని పరిశ్రమలు, పెట్టుబడులతో ఆంధ్రప్రదేశ్ నంబర్-1గా ఎదుగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో నాయకులు, వ్యవసాయ అధికారులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 19వ డివిజన్‌లో కమిషనర్ పర్యటన



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 30)

ఒంగోలు నగర పాలక సంస్థ కమిషనర్ కోడూరు వెంకటేశ్వరరావు కార్పొరేషన్ పరిధిలోని 19వ డివిజన్‌లో పర్యటించారు. స్థానిక కార్పొరేటర్ ఈదర వెంకటసురేష్ బాబుతో కలసి ఆయన డివిజన్‌లోని పారిశుధ్య పనులు, డ్రెయిన్లు పర్యవేక్షించారు. పారిశుధ్య కార్మికులు సేకరించిన చెత్తను డంపింగ్ యాడ్ కు తరలించకుండా అక్కడే తగలబెట్టడంతో సిబ్బందిపై కమీషనర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. మునిసిపల్ సిబ్బంది, సచివాల సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తపరిచారు. ఇటీవల భాగ్యనగర్ ఫోర్త్ లైన్‌లో సీసీ రోడ్డు రోడ్డు వేయడం జరిగింది, కరెంటు స్తంభాలు గాని ట్రాన్స్ఫార్మర్‌లు తీయకుండా రోడ్డు వేయడంతో స్తంభాలు ట్రాన్స్ఫారం రోడ్డు మధ్యలోకి రావడంతో ప్రజలకు ప్రమాదంగా ఉండడంతో ఎలక్ట్రిక్ ఏడీ గారిని పిలిపించి వెంటనే రోడ్డు కి మధ్యలో ఉన్న కరెంటు స్తంభాలు తీసివేసి సైడ్ నా వేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పారిశుధ్యం పై అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని మునిసిపల్ సిబ్బందిని ఆయన హెచ్చరించారు. కమిషనర్ వెంట మునిసిపల్ ఎంఈ, సచివాలయ సిబ్బంది ఉన్నారు.







# అన్న క్యాంటీన్‌లో మూడుపూటలా అన్నదానం

### ఉచితంగా అందజేసిన పొడపాటి సుధాకర్







(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జులై 30)

వలేటివారిపాలెం మండలం కాకుటూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పొడపాటి సుధాకర్ సతీమణి రమాదేవి ద్వితీయ వర్ధంతి సందర్భంగా సుధాకర్ తనయుడు పూర్ణ కార్తిక్, కుమార్తె జస్విక ఆధ్వర్యంలో బుధవారం ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, స్వీట్స్ ఆమె కుటుంబ సభ్యులు కందుకూరు పట్టణం అన్న క్యాంటీన్లో ఉచితంగా ఆహారం అందజేశారు. పలువురు టీడీపీ నాయకులు కార్యక్రమంలో పాల్గొని ఆహార పదార్థాలు వడ్డించారు. కార్యక్రమంలో పట్టణ మాజీ అధ్యక్షుడు పిడికిటి వెంకటేశ్వర్లు, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కల్లూరి శైలజ, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, పట్టణ మహిళా కమిటీ అధ్యక్షురాలు ముచ్చు లక్ష్మిరాజ్యం, పార్టీ నాయకులు ఉన్నం వీరాస్వామి, మేడా మల్లికార్జున, అత్తంటి శ్రీలక్ష్మి, గుండవరపు లక్ష్మీ, తొట్టెంపూడి అశ్వినీ, దివి శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# మల్లవరంలో సుపరిపానలో తొలి అడుగులో ఎరిక్షన్ బాబు





(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, జులై 30)

మండలంలోని మల్లవరం గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. సుపరిపాలనలో భాగంగా ఏడాది పాలనలో ప్రతి ఒక్కరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారని, సంక్షేమం, అభివృద్ధి దిశగా రాష్ట్రం ప్రయాణిస్తుందని తెలిపారు. అనంతరం ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేసి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ మెట్టు శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ గొట్టం శ్రీనివాస్ రెడ్డి మాజీ ఎంపీపీ చంద్రగుంట నాగేశ్వరరావు. మండల నాయకులు మిల్లు కొండారెడ్డి, నక్క శ్రీను, సర్పంచి శ్రీనివాసరెడ్డి, ఎల్లయ్య, నాయకులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జిలు, మండల టీడీపీ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కరేడు భూ సేకరణ వ్యవహారం ఒక కొలిక్కివచ్చినట్లేనని ప్రభుత్వం ప్రకటించటం రైతులను మభ్య పెట్టేందుకే







**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జులై 30)**

కరేడు భూ సేకరణ వ్యవహారం ఒక కొలిక్కి వచ్చినట్లేనని ఆంధ్రజ్యోతి పత్రికలో ప్రభుత్వం ఇచ్చిన వార్తపై బుధవారం కరేడు భూ సేకరణ వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో పత్రికా విలేకరుల సమావేశం ఉలవపాడు లోని తహసిల్దార్ కార్యాలయం వద్ద జరిగింది. ఈ సమావేశంలో భూ పోరాట కమిటీ జేఏసీ నాయకులు మిరియం శ్రీనువాసులు, బత్తుల వెంకట రమణారెడ్డి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కే అజయ్ కుమార్, సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఆర్ మోహన్ మాట్లాడారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కే అజయ్ కుమార్ మాట్లాడుతూ ఈ నెల నాలుగో తేదీ జరిగిన గ్రామ సభ లో సెంటు భూమి కూడా ఇవ్వము, ఇండ్లు ఖాళీ చేసేదే లేదని ఏకగ్రీవంగా నిర్ణయించింది. తీర్మానం చేసింది. ఈ సభలో దాదాపు ఐదు, ఆరు వేల మంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ప్రజాభిప్రాయాన్ని పరికరంలోకి తీసుకొని వెనక్కి పోవలసిన ప్రభుత్వం, తర్వాత దొంగ చాటుగా గ్రామసభ ఈ నెల 26న మరొకసారి జరపాలని ప్రయత్నం చేసి, ప్రజల ఆందోళనతో వెనకడుగు వేశారు. తర్వాత గ్రామంలో ప్రజల మధ్య చీలిక తెచ్చి బయోత్పాతాలు కల్పించాలనేటటువంటి ఉద్దేశంతో ముగ్గురు గిరిజన మహిళల్ని తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపించారు. తర్వాత నోటీసులు ఏదో తుతూమంత్రంగా 10 మందికి ఇచ్చి, మరో కొంతమందికి ఫోన్ లు చేసి, బుధవారం రోజున ఇక్కడ ఉలవపాడు మండల తహసిల్దార్ కార్యాలయంలో ఈ తంతు నిర్వహిస్తున్నారు. ఎందుకు ఇవన్నీ అని నేను ప్రశ్నిస్తున్నాను. రెండోది కలెక్టర్ చదువుకున్న ఐఏఎస్ అధికారి, అలాగే గౌరవనీయులైన కందుకూరు ఎమ్మెల్యే గారు అబద్ధాలు పత్రికలకు చెప్పటం అనేది వారి వృత్తికి కళంకం. ఎందుకని 12, 13 వేల ఎకరాలు ఉండే కరేడు లో ఎవరో కొద్దిమంది పనికిమాలిన మాటల విని 50 లేదా 60 ఎకరాలు, అది వివాదాస్పద భూమి ఇస్తే, దాన్ని హైలెట్ గా చెప్పి నమ్మించి ఆ రకంగా చేయటం అనేది ఎంతవరకు ప్రజాస్వామ్య దేశంలో కరెక్ట్ అనేది అడుగుతున్నాం.

బుధవారం అర్జిలు యిచ్చే ప్రజలే సాక్ష్యం కాదా? మరి కలెక్టరు, అధికారులు ప్రజాపక్షం ఉండాలా, ఇదొక ప్రజాస్వామ్య దేశం, ప్రజల చేత, ప్రజల కొరకు, ప్రజల కోసం ఉండేటటువంటి ప్రభుత్వంలో ఒక ప్రజల పక్షాన నిలబడి మాట్లాడాలా. ఆ విధంగా కాకుండా కడుపు కొట్టే వ్యవహారాన్ని ముక్తకంఠంతో కరేడు ప్రజలు ఖండిస్తున్నారు. అన్ని రాజకీయ పార్టీలు ఐక్యంగా ఉద్యమిస్తున్నారు. ఇక్కడ కులం లేదు, మతం లేదు, చిన్నా లేదు, పెద్దా లేదు. పేదాలేదు. ధనికుడనే మాట లేదు. అందరీ ఐక్యతను మరింతగా పెంచుతున్నారు తప్ప. పట్టుదలకు పోకుండా ఒక అడుగు వెనక్కి వేసి ప్రజల కోరికను మన్నించవలసిందిగా కోరుతున్నాము. లేకపోతే కరేడు ఉద్యమం ఆంధ్ర రాష్ట్ర ఉద్యమంగా మారకముందే మీరు నోటిఫికేషన్ ను ఉపసంహరించుకొని, గౌరవంగా భూ సేకరణ నుండి వెనక్కి పోవలసిందిగా వామపక్షాల తరపున కోరారు. భూ పోరాట కమిటీ నాయకులు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆనంద్ కరేడు రైతులకు ఎకరాకు 20 లక్షలు ఇచ్చేందుకు ఇండోసోల్ కంపెనీ అంగీకరించిందని, ఆక్వా సాగు భూములకు 3 లక్షల నుంచి ఐదు లక్షల వరకు అదనంగా ఇస్తామని ప్రకటించింది. దీంతో 100 ఎకరాలు వరకు రైతులు ఇచ్చేందుకు అంగీకార పత్రాలపై సంతకాలు చేశారని, రైతులు భూములు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని రైతులతో మైండ్ గేమ్ ఆడటం సిగ్గుచేటని పేర్కొన్నారు. వీరంతా అధికార ప్రభుత్వానికి చెందిన వ్యక్తులేనని, వీరిలో ఉద్యమంలో ఉన్న రైతులు ఎవరు లేరని పేర్కొన్నారు. 8400 ఎకరాలలో 100 ఎకరాలు ఏ పాటిదని ప్రశ్నించారు. రైతులను ఉద్యమంలో నుండి దూరం చేసే ప్రభుత్వ చర్యలు మానుకోవాలని కోరారు. గతంలో కందుకూరు ఎమ్మెల్యే టెంకాయచెట్లపాలెంలో జరిగిన ఏడాది సుపరిపాలన సభలో మీ జోలికి రాము... మీ భూమిలు తీసుకోము, మీరేమీ అధైర్య పడవద్దు అని చెప్పారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ రోజు అదే మత్స్యకారులకు ఆఫీసుకు రమ్మని నోటీసులు ఇవ్వటం ఏంటని ప్రశ్నించారు. ప్రభుత్వం ఒకటి చెబుతూ మరొకటి చేస్తూ మత్స్యకారులను మభ్యపెడుతుందని విమర్శించారు. మీడియా సమావేశంలో గ్రామ రైతులు మాలకొండారెడ్డి, అజిత్రెడ్డి, సిపిఎం ఉలవపాడు ప్రాంతీయ కమిటీ కార్యదర్శి జీవీబీ కుమార్, సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు కే నాంచార్లు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యా, వైజ్ఞానిక శిక్షణా తరగతులను జయప్రదం చేయండి



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 30)**

అందరికీ విద్యా, ఉపాధి అవకాశాలు కల్పించాలని గత 50 సంవత్సరాలుగా రాజీలేని పోరాటం చేస్తున్న ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్‌యూ), విద్యార్థులలో శాస్త్రీయ భావజాలం పెంపొందించాలని, మూఢనమ్మకాలు, అశాస్త్రీయ భావజాలానికి వ్యతిరేకంగా ఆధ్వర్యంలో విద్యార్థులను చైతన్య పరిచేందుకు ఆగస్టు 4, 5, 6 తేదీలలో నంద్యాల పట్టణంలో జరుగుతున్న రాష్ట్రస్థాయి విజ్ఞా, వైజ్ఞానిక శిక్షణా తరగతులు జయప్రదం చేయాలని పిడిఎస్ యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజశేఖర్ పిలుపునిచ్చారు. కార్యక్రమాలకు సంబంధించి పోస్టర్ ఆవిష్కరణ ఒంగోలు నగరంలోని ఆంధ్రకేసరి యూనివర్సిటీలో జరిగింది. రాజశేఖర్ మాట్లాడుతూ నూతన ఆర్థిక విధానాలు, ప్రపంచీకరణ,సామ్రాజ్యవాద సంస్కృతి వలన విద్యార్థులలో శాస్త్రీయ భావజాలం తగ్గిపోతుందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా విధానంలో ప్రవేశపెడుతున్న కాషాయీకరణ పాఠ్యాంశాల వలన విద్యార్థుల మెదళ్ళు చిన్నాభిన్నమైపోతున్నాయని, అటువంటి వారిలో శాస్త్రీయ దృక్పథం పెంపొందించాలని జరుగుతున్న ఈ విజ్ఞా, వైజ్ఞానిక శిక్షణా తరగతులు లను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో పిడిఎస్ యూ రాష్ట్ర నాయకులు సిసింద్రీ బాబు, జిల్లా అధ్యక్షుడు శ్యామ్, ఒంగోలు నగర నాయకుడు సచిన్, యూనివర్సిటీ నాయకుడు హరి శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

## బద్దిపూడి, చాగోల్లు గ్రామాల్లో పొలం పిలుస్తుంది మండల ఉద్యాన అధికారి వి విశాల్





**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జులై 30)**

ఉలవపాడు మండల పరిధిలోని బద్దిపూడి, చాగొల్లు రైతు సేవ కేంద్ర పరిధిలో బుధవారం మండల ఉద్యాన అధికారి వి విశాల్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులందరికీ ఖరీఫ్‌లో పంటల యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకానికి అర్హులైన రైతులందరూ తమ బ్యాంకు ఖాతాలకు ఆధార్ తో (ఎన్ పీ సీ ఇ) మ్యాప్ చేపించుకోవాలని , మండలం లో 183 మంది రైతులకు మ్యాప్ కాలేధని మరియు ఈ జాబితాను అన్ని రైతు సేవ కేంద్రంలో గ్రామ వ్యవసాయ సహాయకులు డిస్ప్లే చేశారని తెలిపారు. అలా మ్యాప్ కానీ రైతులందరి అన్నదాత సుఖీభవ పడదు అని తెలియజేశారు, రైతులందరూ తమ రైతు సేవా కేంద్రాలలో సంప్రదించాలని తెలియచేశారు. రైతులందరూ తమ పంటలను ఖరీఫ్ సీజన్ గాను ఈ క్రాప్ తప్పని సరిగా చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతుసేవా కేంద్ర సిబ్బంది యోగేష్ బాబు, మానస ప్రియదర్శిని, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఆదేశాలతో పోస్టుమార్టం థియేటర్ ప్రారంభం



**(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, జులై 30)**

కొండేపి ప్రాథమిక హాస్పిటల్లో మంత్రి ఆదేశాలతో డిసిహెచ్ఎస్ శ్రీనివాస్ నాయక్, డాక్టర్ సూరిబాబు పర్యవేక్షణ అధికారి పోస్టుమార్టం థియేటర్‌ని బుధవారం ప్రారంభించారు. జరుగుమల్లి మండలం పేరాపురం గ్రామానికి చెందిన మారంరెడ్డి రామకృష్ణ మంగళవారం నేల బావిలో పడి చనిపోయాడు. సదరు వ్యక్తికి పోస్టుమార్టం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పరిమళ, డాక్టర్ గీత, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఆగస్టు 2న అన్నదాత సుఖీభవ మొదటి విడత నిధులు విడుదల

## మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జులై 30)**

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మార్కాపురం మండలంలోని దరిమడుగు గ్రామంలో పంట పిచికారి డ్రోన్ యంత్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతు కుటుంబం నుంచి వచ్చిన మన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి రైతుల కష్టాలు ఏంటో తెలుసుకొని ఒక ఎకరాకు మామూలుగా పురుగుమందు పిచికారి చేయాలంటే దాదాపు రోజు సమయం తీసుకుంటుందని అదే పనిని డ్రోన్ నిమిషాలలో పూర్తి చేస్తుందని తెలిపారు. తద్వారా రైతులకు శ్రమ తగ్గుతుందని అధిక దిగుబడులకు అవకాశం ఉంటుందని అన్నారు. ఈ డ్రోన్ల ద్వారా కొంత నిరుద్యోగ సమస్య కూడా తీరుతుందని వారికి ఉపాధి కూడా లభిస్తుందని అన్నారు.





ఆగస్టు 2వ తేదీన అన్నదాత సుఖీభవ పథకం ద్వారా దాదాపు 46 లక్షల మంది రైతులకు సంవత్సరానికి 20000 రూపాయలు గాను మొదటి విడతగా వారి అకౌంట్లో 7వేల రూపాయలు నిధులు జమ చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్‌కి, యువ నాయకులు నారా లోకేష్ బాబుకి, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడుకి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం డ్వాక్రా మహిళలకు పెరటి విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ పెరటి విత్తనాల ద్వారా ఇంటి వద్ద పెరట్లోనే వివిధ రకాల ఆకుకూరలు, కూరగాయలు పండించుకోవచ్చు అని తద్వారా ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ డి ఏ బాలాజీ నాయక్, ఏఓ బుజ్జి బాయి, హెచ్ ఓ రమేష్, టిడిపి నాయకులు జవ్వాజి రామానుజులరెడ్డి, కాకర్ల శ్రీనివాసులు, సీసీ నాగయ్య, వివో ఏ కాసింబి, డ్వాక్రా మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మానవ అక్రమ రవాణా అరికట్టాలి

## మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్




**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జులై 30)**

మానవ అక్రమ రవాణా ప్రపంచ వ్యాప్తంగా అతిపెద్ద సవాలుగా మారిందని మున్సిపల్ చైర్మన్ న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. అంతర్జాతీయ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జడ్జి బి. రూపశ్రీ నేతృత్వంలో బుధవారం బంగారు బాల్యం కమిటి, మండల న్యాయ సేవాధికార సంస్థ,గుడ్ హెల్ప్ ఫౌండేషన్,సార్డ్స్ సంస్థ సంయుక్త అధ్యర్యంలో మానవ అక్రమ రవాణా ను వ్యతిరేకించాలని "మానవ అక్రమ రవాణా అరికట్టదాం- మానవత్వాన్ని నిలబెట్టుదాం" అనే నినాదంతో అవగాహన ర్యాలీ నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు, మహిళల అక్రమ రవాణాపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని చెప్పారు.మానవ అక్రమ రవాణా అరికట్టి మానవ హక్కులను కాపాడుదామని అన్నారు.ఆర్థిక ఇబ్బందులు. నిరక్ష్యరాస్యత కూడా అక్రమ రవాణాకు కారణమని అభిప్రాయపడ్డారు. ఆడపిల్లల అక్రమ రవాణా, మిస్సింగ్ కేసులు పెరగటం ఆందోళన కలిగిస్తోందని చెప్పారు. మానవ అక్రమ రవాణాను అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఆర్.డి.ఓ కేశవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ మానవ అక్రమ రవాణాను నిరోధించేందుకు ప్రభుత్వ శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల తోపాటు సమాజంలో ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం బాలల రక్షణ, మహిళల భద్రతకు, ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు.మహిళల రక్షణ కోసం శక్తి యాప్ ను రూపొందించారాని, ప్రతి మహిళ తమ స్మార్ట్ ఫోన్లో ఈ యాప్‌ను డౌన్లోడ్ చేసుకోవాలని, ఎలాంటి ఆపద వచ్చినా పోలీస్ 100, ఒన్ నేషన్ ఒన్ నెంబర్ 112, చైల్డ్ హెల్ప్ లైన్ 1089 కు కాల్ చేసి సహాయం పొందవచ్చని తెలిపారు.కార్యక్రమంలో స్టాటిటికల్ ఆఫీసర్ పిల్లి రమణా రెడ్డి, కనిగిరి పోలీస్ స్టేషన్ ఎఎస్ఐ భాస్కర్ రావు, బంగారు బాల్యం కమిటి సభ్యులు గుడ్ హెల్ప్ ఫౌండేషన్ రమేష్ బాబు,జి ఎస్ అండ్ జి డి కె ఫౌండేషన్ కోఆర్డినేటర్ నవకుమార్, సార్డ్స్ ప్రతినిధులు ఎలీషా, పవన్,గుడ్ హెల్ప్ ప్రతినిధులు, వివిధ ప్రభుత్వ శాఖల సిబ్బంది, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయాలను తనిఖీ చేసిన నగర కమిషనర్ వెంకటేశ్వరరావు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 30)**

ఒంగోలు నగర పాలక సంస్థ కమీషనర్ కోడూరు వెంకటేశ్వరరావు బుధవారం పేర్నమిట్ట, అన్నవరప్పాడు సచివాలయాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఇందులో భాగంగా కమీషనర్ తనిఖీ సమయంలో పేర్నమిట్ట, అన్నవరప్పాడు సచివాలయామూలలో లేని సెక్రటరీలకు మెమో ఇవ్వవలసిందిగా సంబంధిత గుమస్తాకు ఆదేశాలు ఇచ్చారు. సచివాలయం విధులలో ఉండి హాజరు పట్టిక సంతకం చేయనందుకు అన్నవరప్పాడు ఎడ్యుకేషన్ సెక్రటరీ ని మందలించారు. అలానే పేర్నమిట్ట సచివాలయ హెల్త్ సెక్రటరీ మూవ్మెంట్ రిజిస్టర్ నందు నమోదు చేయకుండా ఔట్డోర్ వెళ్లినందుకు షోకాస్ ఇవ్వవలసిందిగా ఆదేశాలు ఇచ్చారు. ఆ తరువాత కమీషనర్ సచివాలయం పరిధిలో జరిగిన పీ4 సర్వే ,దానిలో బంగారు కుటుంబాలు ఎన్ని ఉన్నాయి ఎంతగా మంది మార్గదర్శులు ఎన్ని కుటుంబాలు దత్తత తీసుకున్నాయి వివరములు సెక్రటరీస్ నుంచి తెలుసుకున్నారు. అలానే సచివాలయ పరిధిలో గల వ్యాపారస్తులను, ఎన్ఆర్ఐలను గుర్తించి వారి వద్దకు వెళ్లి పీ4 సర్వే గురించి వారికి వివరించి బంగారు కుటుంబాలను దత్తత తీసుకొనే విధంగా చూడాలని కమీషనర్ సచివాలయ సిబ్బందికి తెలిపారు.



# ఎఆర్‌టి సెంటర్ల ఆకస్మిక తనిఖీ



వెలుగు, ఒంగోలు, జులై 30)

జిల్లాలోని ఎ.ఆర్.టి., సరోగసి చట్టం క్రింద రిజిస్టర్ అయిన ఎ.ఆర్.టి. సెంటర్లను జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ టి.వెంకటేశ్వర్లు ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. జిల్లలో ప్రస్తుతం సహాయక పునరుత్పత్తి కేంద్రాలు 11 ఉన్నాయనని, ఆరు సరోగసి కేంద్రములు పనిచేయుచున్నాయి అని తెలిపారు. ఈ సందర్భంగా నగరంలోని ఒయాసిస్, దుర్గ , బెతూర్ మొదలగు ఎ.ఆర్.టి. సెంటర్లను ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం అర్హతగల డాక్టర్స్ ,పారామెడికల్ సిబ్బంది నిర్దేశించిన పరికరములు కేంద్రాలలో అందుబాటులో ఉన్నదిలేనిది పరిశీలించారు ఎ.ఆర్.టి. సెంటర్లో అందించు సేవలను, ధరల పట్టికను ప్రజలకు అర్ధము అయ్యువిధముగా తెలుగు, ఇంగ్లీష్ బాషలలో ప్రదర్శించవలేనని ఆదేశించారు అదేవిధముగా నిబంధనల ప్రకారం అన్ని రికార్డులను విధిగా సక్రముగా అమలు చేయాలని ఆదేశించారు. ఎ.ఆర్.టి, సరోగసి చట్టం క్రింద రిజిస్టర్ కబడినటువంటి ఎ.ఆర్.టి. సెంటర్లనందు రిజిస్ట్రేషన్ సమయములో సమర్పించిన సిబ్బంది పై అధికారులు తనిఖీ వచ్చినపుడు అందుబాటులో ఉండవలెనని తెలిపారు. ఏదైనా సిబ్బంది, పరికరముల పై మార్పులు ఉన్నచో వెంటనే జిల్లా రిజిస్టర్డ్ అధారిటీ అయినా జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి తెలపాలని ఆదేశించారు. నిబంధనలకు విరుద్ధంగా ఎ.ఆర్.టి, సరోగసి సెంటర్లను నిర్వహిస్తున్న సెంటర్లపై సరోగసి చట్టం ప్రకారం కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతినెల ఎఆర్‌టి, సరోగసి సెంటర్ల నివేదికలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి కార్యాలయానికి 5వ తేది లోపల సమర్పించాలని ఆదేశించారు. జిల్లాలో రిజిస్ట్రేషన్ కాకుండా ఎవరు అయినను ప్రవేట్ ఆసుపత్రి ల్యాబ్, డయాగ్నొస్టిక్ సెంటర్లను నడుపుతున్నట్లు అయితే వెంటనే తమ దృష్టికి తెచ్చిన యడల వారి మీద తగు శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాస్ మీడియా అధికారి డి శ్రీనివాసులు పాల్గొన్నారు.





## జిల్లా పర్యటనకొస్తున్న అధినేతకు ఘన స్వాగతం చెప్పండి

### బుర్రా మధుసూదన్ యాదవ్



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జులై 30)

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాకు విచ్చేస్తున్న మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డికి ఘన స్వాగతం పలకాలని మాజీ ఎమ్మెల్యే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ కార్యకర్తలకు, నాయకులకు పిలుపునిచ్చారు. మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డితో మూలాఖత్‌కు, నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి కుటుంబ పరామర్శకు విచ్చేస్తున్న అధినేతకు స్వాగత సుమాంజలి పలికేందుకు సన్నద్ధం చేస్తూ మండల పార్టీ , పట్టణ పార్టీ అధ్యక్షులతో పార్టీ కార్యాలయంలో సమావేశమై సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు అనుములు లక్ష్మీనరసింహం, లింగసముద్రం అధ్యక్షులు నోటి వెంకటేశ్వరరెడ్డి, గుడ్లూరు అధ్యక్షులు కాపులూరి కృష్ణ , ఉలవపాడు మండల అధ్యక్షులు నన్నం పోతురాజు, కందుకూరు మండల అధ్యక్షులు ఈదర రమేష్, కందుకూరు పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ, జిల్లా నాయకులు తోకల కొండయ్య, చీమల వెంకటరాజా, ముప్పవరపు కిషోర్, బిల్లా రమణయ్య, రాష్ట్ర నాయకులు గణేశం గంగిరెడ్డి, చెరుకూరు బ్రహ్మయ్య, నియోజకవర్గ నాయకులు నల్లమోతు చంద్రమౌళి ,అమరనాథరెడ్డి, యరమల నాగభూషణం, ఉచ్చులూరి రవీంద్ర, పులి రమేషు రేణమాల.అయ్యన్న, ఎడ్ల మాధవరెడ్డి, తల్లపునేని గోపి, షేక్ రహీం, షేక్ దస్తగిరి భాష, మట్లె వేణుగోపాల్, కాపులూరి మధుసూదన్, అప్పన బోయిన రాజేష్, బద్దిపూడి జయరావు, ఈర్ల వెంకటేశ్వర్లు, కాట్రగడ్డ వెంకట్రావు, పసుపులేటి వెంకటేష్, జంగిలి ఇశ్రాయేలు, జిల్లెలమూడి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## బీసీవై పార్టీ అధినేతకు కృతజ్ఞతలు తెలియజేసిన గిరిజన నాయకుడు కత్తి బాలకోటయ్య



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జులై 30)

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఉలవపాడు మండలం కరేడు పంచాయతీ రామకృష్ణాపురం గిరిజన యానాది కాలనీకి చెందిన ముగ్గురు గిరిజన మహిళలు అరెస్టు విషయంలో మా గిరిజన యానాదులలో కరేడు పంచాయతీలో ఉన్న కుటుంబ సభ్యులందరిలో ఒక కుటుంబ సభ్యునిగా నిలబడి భరోసా కల్పించిన రామచంద్ర యాదవ్ అన్నగారికి మా యొక్క ఖరీదు రైతులు మరియు గిరిజనులు కు వచ్చే ఎలాంటి సమస్యల్లోనైనా నేనున్నాను అంటూ భరోసా కల్పించిన మనసున్న ఒకే ఒక్క వ్యక్తిగా మేమందరం కూడా మాలో ఒక కుటుంబ సభ్యుడు అనుకునే రామచంద్ర యాదవ్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. శనివారం జరిగిన పోలీస్ స్టేషన్ దగ్గర నిరసన విషయంలో గిరిజనులకు అండగా రైతులు మరియు కర్రేడు గ్రామస్తులు నిలిచిన విషయములో ప్రతి ఒక్కరికి పేరుపేరునా నా యొక్క హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని యానాది సంఘాల మహాకూటమి నెల్లూరు జిల్లా కోశాధికారి కత్తి బాలకోటయ్య, యానాదుల చైతన్య వేదిక కమిటీ తెలిపింది.

## అన్ని రాజకీయ పార్టీలు రైతులకు సంపూర్ణ మద్దతు ప్రకటించటం సంతోషకరం

### *139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు*

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జులై 30)

కరేడు గ్రామంలో రైతులతో బుధవారం రైతు ఉద్యమ నాయకుడు, 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు సమావేశమై ప్రభుత్వం రైతులను విభజించే విధంగా లేనిపోయిన ఆశలు చూపిస్తూ మైండ్ గేమ్ ఆడుతుందన్నారు. ఈ విషయంపై రైతులు ఐక్యమత్యంతో ఉండి ప్రభుత్వంపై ఉద్యమం చేయవలసిన ఆవశ్యకత ఏర్పడిందని, అన్ని రాజకీయ పార్టీలు రైతులకు సంపూర్ణ మద్దతు ప్రకటించటం సంతోషకరమన్నారు. నెల్లూరు జిల్లా కలెక్టర్ 100 ఎకరాలు భూమిని ఇవ్వటానికి రైతులు ముందుకు వచ్చారని మీడియాతో చెప్పటం ఆశ్చర్యంగా ఉందన్నారు. కోర్టులో పెండింగ్లో ఉన్న భూములు ఇస్తామని ఒకరి ఇద్దరు చదవడంతో అంతా అయిపోయినట్టుగా 20 లక్షలకు రైతులందరూ ఆమోదం తెలిపినట్లుగా మీడియాకు కలెక్టర్ చెప్పటం దారుణమన్నారు. రానున్న రోజులలో విజయవాడ నగరం నందు అన్ని రాజకీయ పార్టీలు, విద్యార్థి, యువజన సంఘాలు, అభ్యుదయవాదులతో భారీ సమావేశం ఏర్పాటు చేసుకొని రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమానికి సిద్ధం కావలసిన అవసరం ఏర్పడిందన్నారు. స్థానిక శాసనసభ్యులు అభిప్రాయాన్ని తెలుసుకొని ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి గ్రామ రైతులకు అన్యాయం జరగకుండా చూడవలసింది పోయి రైతుల మధ్య చిచ్చుపెట్టి రైతులకు అన్యాయం చేయడం తగదన్నారు. ఎమ్మెల్యేగా ప్రజల పక్షాన నిలబడాల్సింది పోయి పరిశ్రమల వారి ప్రయోజనాల కోసం ప్రయత్నం చేయడం దారుణమన్నారు. ఒకపక్క ఉద్యమాలు చేస్తూనే మరోపక్క న్యాయపోరాటం కూడా చేయటం జరుగుతుందన్నారు. అంతిమంగా భూములను, గ్రామాన్ని కాపాడుకోవటమే రైతుల ఏకైక లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్చూరి కృష్ణారెడ్డి, వాక రాజశేఖర్‌రెడ్డి, సవరం వెంకటేశ్వర్లు, నాలం సుబ్బారావు, సవరం చిన్న వెంకట్రావు, పోటు రమణయ్య, దాసురి శంకరారెడ్డి, మంగమూరి శ్రీనివాసులురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో చక్రపాణి ప్రసాద్‌ను అరెస్ట్ చేసి, సస్పెండ్ చేయాలి

### ఎంఆర్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు రావినూతల కోటిమాదిగ, జిల్లా కో కన్వీనర్ నేదరపల్లి జయరాజ్ మాదిగ

(షణ్ముఖ వెలుగు, కంభం, జులై 30)



లైంగిక దాడి చేసిన తర్లుపాడు యంపిడిఓ చక్రపాణి ప్రసాద్‌ను యస్సీ, యస్టీ అట్రాసిటీ చట్టం క్రింద అరెస్ట్ చేసి, సస్పెండ్ చేయాలని ప్రకాశంజిల్లా కలెక్టర్, మేజిస్ట్రేట్‌ను యంఆర్పియన్ జిల్లా అధ్యక్షులు రావినూతల కోటిమాదిగ, జిల్లా కో కన్వీనర్ నేదరపల్లి జయరాజ్ మాదిగ కోరారు. ఈ సందర్భంగా రావినూతల కోటి మాదిగ మాట్లాడుతూ జెడ్డా ప్రవళ్ళిక అను ఆమె యం.జి.యన్.ఆర్.జి.యస్, తర్లుపాడు నందు పదేళ్ల నుంచి అటెండరుగా పనిచేస్తుంది. ఈ కార్యాలయములో యం.పి.డి.ఓ..గా విధులు నిర్వహిస్తున్న చక్రపాణి ప్రసాద్ తేది. 21.07.2025 సోమవారం సాయంత్రం 5.30 గంటల సమయంలో ఆమెను లైంగికంగా వేధించుచూ, ఆమెను బలవంతంగా చేయి పట్టుకొని లాగినాడు. ఆమె భయపడి పెద్ద పెద్దగా కేకలు వేస్తూ, బయటకు పరుగులు తీసుకుంటూ వచ్చినది. మరుసటి రోజు ఆమె జ్వరంతో ఆఫీసుకు వెళ్ళలేదు. తదుపరి తేది. 23.07.2025 బుధవారం యధావిధిగా ఆమె ఆఫీసుకు వెళ్ళి తన పనులు తాను చేసుకొనుచుండగా, ఆ రోజు సాయంత్రం 5.45 గంటల సమయంలో అందరూ ఆఫీసునుండి వెళ్ళిపోగా, ఆమెతో పాటు మరొక అటెండరు అయిన ఉదయ్ మాత్రమే ఆఫీసులో ఉన్నారు. ఆమె కూడా ఇంటికి వెళ్ళే సమయంలో అప్పుడే వెళ్ళొద్దు. టీ తీసుకొనిరా అని చెప్పినాడు. ఆ సమయంలో అతను వాష్ రూంలో ఉండి, వాష్రూం క్లీన్ చేయాలి రా అని పిలవగా, సార్ నేను ఉదయమే వాష్రూం క్లీన్ చేసాను, మరలా రేపు ఉ దయం క్లీన్ చేస్తానని చెప్పినా, లేదు వాష్రూం క్లీన్గా లేదు, ఇప్పుడే వచ్చి క్లీన్ చేయమని గట్టిగా చెప్పినాడు. ఆమె వాష్రూమ్లోకి వెళ్ళకుండా బయటే ఉండి, మీరు బయటకు రండి సార్, నేను క్లీన్ చేస్తాను అని చెప్పినా, లేదు లోపలికా రా అని అన్నాడు. ఆమె లోపలికి వెళ్ళే క్రమంలో అతను బయటకు వచ్చి ఆమె చేయి పట్టుకొని లాగి, క్రింద పడవేసి, నన్ను బలత్కారం చేయబోయాడని ఆరోపించింది. బాధితురాలు పెద్ద పెద్దగా కేకలు వేసేసరికి, అదే సమయంలో ఆఫీస్ అటెండర్ అయిన ఉదయ్ ఆమె కేకలు విని లోపలికి వచ్చి, సార్ ఇలా చేయడం పద్ధతేనా అని ప్రశ్నించగా సమాధానం చెప్పకుండా కారు ఎక్కి వెళ్ళిపోయినాడు. ఈ విషయం గురించి తేది. 24-07-2025న ఆమె తర్లుపాడు పోలీస్ స్టేషనులో ఫిర్యాదు ఇవ్వగా పోలీసు వారు ఎంక్వయిరీ చేసి, సదరు చక్రపాణి ప్రసాద్‌పై కేసు నమోదు చేసారు. కానీ ఇంతవరకు పోలీసులు అతనిని అరెస్ట్ చేయలేదు. ప్రభుత్వ కార్యాలయములో చిన్న ఉద్యోగిగా పనిచేయుచున్న ఆమెను మానసికంగా వేధించి, శారీరకంగా హింసించి, ఆమెపై లైంగిక దాడి చేసినటువంటి యంపిడిఓ చక్రపాణి ప్రసాద్‌ను చట్టపరమైన చర్యలు తీసుకొని అరెస్ట్ చేసి, శాఖాపరమైన చర్యలు తీసుకొని అతనిని శాశ్వతంగా విధులనుండి తొలగించాలని, గతంలో ఇతను పనిచేసినటువంటి కార్యాలయాల్లో కూడా ఇతను ఇలాగే మహిళలను వేధించిన విషయాలు ఉన్నాయని, ఇలాంటి ఉన్మాధి అధికారిపై తక్షణమే కఠినమైన చర్యలు తీసుకొని మహిళలు వేధింపులకు గురికాకుండా చూడాలని మాదిగ రిజరేషన్ పోరాట సమితి తరఫున జిల్లా అధ్యక్షులు రావినూతల కోటిమాదిగ, జిల్లా కార్యదర్శి నెదరపల్లి జయరాజ్ మాదిగలు డిమాండ్ చేసారు.

## మానవ అక్రమ రవాణా వ్యవస్థీకృత నేరం

### జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ న్యాయమూర్తి షేక్ ఇబ్రహీం షరీఫ్






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 30)

స్థానిక దామచర్ల సక్కుబాయమ్మ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ న్యాయమూర్తి షేక్ ఇబ్రహీం షరీఫ్ మానవ అక్రమ రవాణా అనేది వ్యవస్థీకృత నేరం అని, ఆ దోపిడీని అంతం చేయడం ఎలా అనే విషయాన్ని విద్యార్థినులకు వివరించారు. అక్రమ రవాణా నిరోధ చట్టం 1956 గురించి,బలవంత, ప్రలోభ అక్రమ రవాణా అనేది నేరము అనే విషయాన్ని పిల్లలకు వివరించడం, వ్యభిచార గృహం నిర్వహణ దానికి సంబంధించిన శిక్షలు గురించి వివరించడం జరిగింది .కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ డి కళ్యాణి మాట్లాడుతూ పిల్లలు ప్రలోభాల పాలవకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనేది వివరించారు. చదువుతో ప్రలోభాలను తెలివిగా ఎలా తప్పించుకోవచ్చు అనే విషయాన్ని కూడా ఉదాహరణ పూర్వకంగా పిల్లలకు వివరించారు. బలహీన, మధ్య మరియు ఉన్నతి వర్గాల పిల్లలు ఏ విధంగా అక్రమ రవాణాకు గురి అవుతున్నారో సోదాహరణంగా ప్రొబిషనరీ అధికారి రత్న ప్రసాద్ వివరించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల సాధికార మహిళా విభాగం వారు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి ఇందిర,బి శ్రావణి , శ్రీనివాసులు , తదితర అధ్యాపక , అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## 50 వాహనాలు స్వాధీనం










(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 30)

ఒంగోలు నగరంలోని బుధవారం సరైన పత్రాలు, త్రిబుల్ రైడ్, ర్యాష్ డ్రైవింగ్, పెద్దపెద్ద సైలెన్సర్లతో సౌండ్స్ చేస్తూ నడుపుతున్న 50 వాహనాలను వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు తరలించి, విద్యార్థులు, యజమానులను వన్ టౌన్ స్టేషన్‌కు తీసుకుని వచ్చి డిఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. నెంబర్ ప్లేట్లు గవర్నమెంట్ వారిచ్చిన నెంబర్ ప్లేట్లు మాత్రమే వాహనాలకు ఉండాలని, సినిమా హీరోలు ఫొటోలతో ఉన్న నెంబర్ ప్లేట్లను ఉంచితే ఫైన్ వేస్తామని తెలిపారు. గంజాయి కొనిన, అమ్మిన, పోలీసులకు దొరికితే కేసులు పెట్టి కఠినమైన శిక్షలు ఉంటాయని స్టూడెంట్స్ కు హెచ్చరించారు. ఈ కౌన్సిలింగ్లో తాలూకా సిఐ విజయ్ కృష్ణ, వన్ టౌన్ సీఐ నాగరాజు, టూ టౌన్ సీఐ మేడా శ్రీనివాసరావు, ఎస్సైలు పాల్గొన్నారు.

## రేపటితో ముగియనున్న ప్రధానమంత్రి ఫసల్ భీమా గడువు

### ఏవో వెంకటేష్





**(షణ్ముఖ వెలుగు, మద్రిపూడి, జులై 30)**

మండలంలోని అంకేపల్లి రైతు సేవా కేంద్రం నందు మండల వ్యవసాయ అధికారి వెంకటేష్ ఆధ్వర్యంలో బుధవారం నాడు పొలం పిలుస్తుంది కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వెంకటేష్ మాట్లాడుతూ ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకానికి రేపటితో గడువు ముగుస్తుందని రైతులకు రైతులందరూ స్వచ్ఛందంగా ప్రధానమంత్రి ఫసల్ బీమా పథకంలో నమోదు కావాలని తెలియజేశారు. ఈ పథకంలో నమోదు కావడానికి ఒక ఎకరానికి కందికి 430 రూపాయలు, వరికి 860 రూపాయలు, మినుముకి 205 రూపాయలు, నువ్వులకి 180 రూపాయలు, మిరపకి 4500 రూపాయలు, సజ్జకి 156 రూపాయలు రైతులు ప్రీమియం చెల్లించాలని తెలియజేశారు. ప్రధానమంత్రి ఫసల్ భీమా పథకంలో రైతులు నమోదు కావాలంటే ముందుగా రైతు సేవా కేంద్రంలోని గ్రామ వ్యవసాయ సహాయకులను వద్ద పంట ధ్రువీకరణ పత్రం పొంది, దగ్గరలోని మీసేవ కేంద్రాల వద్ద ప్రధానమంత్రి ఫసల్ బీమా పథకంలో నమోదు కావాలని తెలియజేశారు. అదేవిధంగా ప్రధానమంత్రి ఫసల్ బీమా పథకం లో నమోదైన రైతుల పంటల వివరాలు, వ్యవసాయ శాఖ సిబ్బంది చేపట్టే పంట నమోదు లో వివరాలు కూడా ఒకే విధంగా ఉండాలని తెలియజేశారు. అనంతరం క్షేత్ర పర్యటన చేసి రైతులకు పలు సూచనలు సలహాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు శివ, గ్రామ రైతులు పాల్గొన్నారు.

వాహనాల పన్నుచెల్లింపుకు నేడు ఆఖరు తేదీ

## రేపటి నుంచి స్పెషల్ డ్రైవ్ రోడ్డు భద్రతపై ప్రత్యేక దృష్టి

### ఆర్టిఓ శ్రీ చందన



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జులై 30)**

వివిధ వాహనాలకు సంబంధించి త్రైమాసిక పన్ను చెల్లింపునకు నేడు ఆఖరు రోజు అని ఆగస్టు 1వ తేదీ నుంచి స్పెషల్ డ్రైవ్ చేపట్టి పన్ను చెల్లించని వాహనాలను సీజ్చసి ఫైన్ వేస్తామని మార్కాపురం ఆర్టీఓ శ్రీ చందన తెలిపారు. బుధవారం తన కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రెస్మీట్లో మాట్లాడుతూ జీపులు, కార్లు, టిప్పర్లు, బస్సులు, ట్రాక్టర్లు, ఇతర గూడ్స్ ప్రైవేటు వాహనాల యజమానులు అందురు కూడా ఈ నెల 31లోపు పన్నుచెల్లించాలని అన్నారు. సాధారణంగా ఇవన్నీ కూడా జూన్ 30లోపు చెల్లించాలని, ప్రభుత్వం జూలై 30 వరకూ పన్ను చెల్లింపుకు అవకాశం ఇచ్చిందని తెలిపారు. వినియోగంలేని వాహనాలు ఏవైనా ఉంటే ట్రాన్స్పోర్టుకు సంబంధించిన వెబ్సైట్లో నమోదుచేస్తే ఫెనాల్టీ ఉండదని తెలిపారు.మార్కాపురం డివిజన్లో సుమారు 250 స్కూల్ బస్సులు ఉన్నాయని, జూలై 12 నాటికి 97 బస్సులు మాత్రమే ఫిట్నెస్ సర్టిఫికేట్ తీసుకున్నాయని, మిగిలిన బస్సులకు తామే చెచ్చేసి ఫిట్నెస్ ఇచ్చామని అన్నారు. ఇంకా డివిజన్ వ్యాప్తంగా 30 స్కూల్ బస్సులు ఉన్నాయని, వాటికి వెంటనే ఫిట్నెస్ సర్టిఫికేట్ తీసుకోవడమా, వాడకపోతే తాము సమచారం అందించడం చేయాలని అన్నారు. 15 సంవత్సరాలు దాటిన బస్సులను స్కూల్ పిల్లలను తీసుకెళ్లేందుకు వాడవద్దని అన్నారు. రోడ్డు భద్రతా ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టిపెట్టినట్టు ఆమె తెలిపారు. ఇందులో భాగంగా స్కూళ్లు, కళాశాలలు, డ్రైవర్లకు అవగాహన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. తరచుగా రోడ్డు ప్రమాదాలు జరగకుండా గుర్తింపు బోర్డులు ఏర్పాటు చేయించాలని సూచించారు. వెహికల్ ఇన్స్పెక్టర్ మాధవరావు, తదితరులు పాల్గొన్నారు.

# మోసం చేయడం చంద్రబాబు నైజం

# 14 నెలలు అయినా హామీలను అమలు చేయరా?

### ఏడాది కాలంలోనే ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత

**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జులై 30)**



కందుకూరు పట్టణంలోని ఏకలవ్య నగర్ 1 వ వార్డు బాబు షూరిటీ మోసం గ్యారెంటీ చంద్రబాబూస్ రీకాలింగ్ మ్యానిఫెస్టో కార్యక్రమంపై సమావేశం నిర్వహించి అనంతరం వార్డులో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే, కందుకూరు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెసు పార్టీ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ మోసం చేయడం చంద్రబాబు నైజమన్నారు. బుధవారం కందుకూరు పట్టణం 1 వార్డు ఏకలవ్య నగర్ లో బాబు షూరిటీ..మోసం గ్యారెంటీ.. చంద్రబాబూస్ రీకాలింగ్ మ్యానిఫెస్టో కార్యక్రమం రచ్చబండ నిర్వహించారు. అనంతరం వార్డులో పర్యటించారు. బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమంపై ప్రజల మొబైల్ ఫోన్ లలో క్యూ ఆర్ కోడ్ ను డౌన్ లోడ్ చేయించి ,స్కాన్ చేపించి కూటమి ప్రభుత్వ మోసాలను వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత వైఎస్ఆర్ సిపి ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిని,అదే విధంగా ఎన్నికలకు ముందు చంద్రబాబు ,కూటమి నేతలు సూపర్ సిక్స్ తో పాటువు143 హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చి పధ్నాలుగు నెలలు అవుతున్నా హామీలను అమలు చేయకపోవడాన్ని వివరించారు. ప్రజా సంక్షేమం ఒక్క జగన్ మోహన్ రెడ్డితోనే సాధ్యపడుతుందన్నారు. గత ముఖ్యమంత్రి ఎన్నికల మ్యానిఫెస్టో ను ఒక పవిత్ర గ్రంధంలా భావించి హామీలన్నింటినీ అమలు చేయగా, నేడు చంద్రబాబు ఎన్నికల మ్యానిఫెస్టో అమలుపై దృష్టి సారించడంలేదన్నారు. ఎన్నికలకు ముందు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లు త్రికరణ శుద్దితో సంతకాలు చేసిన బాండ్లను ప్రజలకు ఇచ్చారని, అధికారంలోకి వచ్చి పధ్నాలుగు నెలలు దాటుతున్నా బాండ్లలో పేర్కొన్న ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని అమలు చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ, జిల్లా జాయింట్ సెక్రెటరీ తోకల కొండయ్య, రాష్ట్ర బూత్ జాయింట్ సెక్రెటరీ గణేశం గంగిరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి ముప్పవరపు కిషోర్, మేధావుల సంఘం జిల్లా అధ్యక్షులు రావులకొలు బ్రహ్మానందం, నియోజకవర్గ గ్రీవెన్స్ అధ్యక్షులు యరమల నాగభూషణం, సీనియర్ నాయకులు గేరా మనోహర్, తలపనేని గోపి, కూరపాటి వెంకట్రామిరెడ్డి, యద్ల మాధవరెడ్డి, నగల్ల నారయ్య, అమ్మనబోయిన. మాధవరావు, షేక్ రహీం, జిల్లెలమూడి కోటేశ్వరరావు, షేక్ సుల్తాన్,దస్తగిరి భాష ,శ్రీరామ కుమారస్వామి, షేక్ రిజ్వాన్, మౌలాలి, పోటు వెంకట్రావు,మహేష్ బాబు, పగడాల నాగూరు, మల్లీబోయిన శివకృష్ణ, ముద్దబత్తిన శ్రీను, రామారావు, చేనికల నాగేశ్వరరావు, మస్తాను, గఫూరు, హరికృష్ణ రెడ్డి, బాలకృష్ణారెడ్డి, పి సుగుణచారి, డబ్బుకొట్టు ఆదియ్య, కొచ్చర్ల మోహన్, షేక్ బికారి తదితరులు పాల్గొనటం జరిగింది. వార్డులో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# స్థిరమైన జీవనోపాధి కల్పనకు సూక్ష్మరుణ ప్రణాళిక

### జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 30)**

స్వయం సహాయక సంఘాల మహిళలకు స్థిరమైన జీవనోపాధి కల్పించే లక్ష్యంతో సూక్ష్మరుణ ప్రణాళిక (మైక్రో క్రెడిట్ ప్లాన్), ఏసిఎల్‌పి పథకాలు అమలు చేయడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. బుధవారం ఉదయం ఒంగోలు కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, డిఆర్డి ఏ, వ్యవసాయ, పశు సంవర్ధక, సెరికల్చర్, చేనేత , జౌళి శాఖ, పరిశ్రమలు, ఉద్యాన శాఖ, ఎల్ డి ఎం తదితర శాఖల అధికారులతో సమావేశమై స్వయం సహాయక సంఘాల మహిళలకు స్థిరమైన జీవనోపాధి కల్పించుటకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించి దిశానిర్దేశం చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, క్షేత్ర స్థాయిలో స్వయం సహాయక సంఘాల మహిళల జీవన ప్రమాణాలు మెరుగుపర్చేలా, స్థిరమైన జీవనోపాధి కల్పించేలా ఏ ఏ శాఖల లో సబ్సిడీ యూనిట్స్ అమలు చేస్తున్నారో వారికి అవగాహన కల్పించి యూనిట్స్‌ను వారికి అందచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో మొత్తం 45,297 స్వయం సహాయక సంఘాలు ఉండగా, 4,46,026 మంది సభ్యులు ఉన్నారని, వీరి జీవన ప్రమాణాలు మెరుగు పడేలా చర్యలు తీసుకోవాలన్నారు. వీరిలో గుర్తించబడిన పి4 కుటుంబాలకు ప్రాధ్యానత ఇస్తూ వారి జీవన ప్రమాణాలను మెరుగుపరుచేలా యూనిట్ల స్థాపనకు పొదుపు సంఘాల సభ్యులలో అవగాహన కార్యక్రమాలు క్షేత్ర స్థాయిలో చేపట్టాలన్నారు. ప్రభుత్వం వ్యవసాయ శాఖ, ఉద్యానశాఖ, పట్టుశాఖ, పశు సంవర్ధక శాఖ, మత్స్యశాఖ మరియు ఫుడ్ ప్రోసెసింగ్ మొదలగు శాఖలు వారి వార్షిక సుస్థిర జీవనోపాధులు సంఘ సభ్యుల ద్వారా చేయుటకు సెర్ప్ తో సమన్వయం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్డిఏ పిడి నారాయణ, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస రావు, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రవికుమార్, జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీనివాస రావు, జిల్లా సెరికల్చర్ అధికారి సంజయకుమార్, జిల్లా పరిశ్రమల అధికారి శ్రీనివాస రావు, ఎల్‌డిఎం రమేష్ కుమార్, జిల్లా చేనేత జౌళి శాఖాధికారి, ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## ఉలవపాడులో ఘనంగా బహుజన టీచర్స్ అసోసియేషన్ 25వ ఆవిర్భావ దినోత్సవం



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జులై 30)**

బహుజన టీచర్స్ అసోసియేషన్ బీటీఏ 25వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఉలవపాడు బిటిఏ మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశాని మండల బిటిఏ ప్రధాన కార్యదర్శి ధన్యాసి మురళి మోహన్ సభా పరిచయం చేయగా, ఉలవపాడు మండల శాఖ అధ్యక్షులు పున్నేపల్లి శ్రీను అధ్యక్షత వహించారు. ఈయన మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పూలే ఏర్పడి ఉపాధ్యాయ సమస్యలతో పాటు సమాజంలోని బడుగు బలహీన వర్గాల సమస్యల పట్ల కూడా సామాజిక బాధ్యతతో వ్యవహరిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న బిటిఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు మేడికొండ భాస్కరరావు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. అధికారంలోకి వచ్చిన రాష్ట్ర ప్రభుత్వం తాము ఇచ్చిన హామీ మేరకు పెండింగ్ లో ఉన్న డి ఎ బకాయిలను వెంటనే చెల్లించాలని ,మెరుగైన పిఆర్ సి ఇస్తానన్న ప్రభుత్వం వెంటనే ఐ ఆర్ ప్రకటించాలని కోరారు. కార్యక్రమానికి ముందుగా బి టి ఏ రాష్ట్ర సీనియర్ నాయకులు సుదర్శన్ ప్రభాకర్ బి టి ఏ జెండాను ఆవిష్కరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దార్ల కోటేశ్వరరావు, జిల్లా నాయకులు ఎద్దు శ్రీనివాసులు, మండల నాయకులు ఎలిచర్ల కోటేశ్వరరావు, పాలేటి సుబ్బారావు, తోటి చంద్రమౌళి, దాసరి బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com